# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528



ఆదిలాబాద్, హైదరాబాద్ బుధవారం, 02 అక్టోబర్ 2024 సంపుటి: 17 సంచిక: 145 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : వర్ధమాన యోగము , ఫలితము: ఉద్యోగము దైవ దర్శనం తీర్థయాత్రలకు మంచిది

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# ఈటల రాజేందర్ పెద్ద స్కెచ్!




## అధ్యక్ష పదవికై వడివడిగా అడుగులు

### వర్క్ అవుట్ అయితే రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి ప్లాన్?

తెలంగాణ ఉద్యమం నుంచి ఈటల రాజేందర్ పేరు తెలియని వారు లేరు. గతంలో స్టూడెంట్ లీడర్ అయిన ఈటల ఆ తరువాత ఉద్యమ పార్టీ టీఆర్ఎస్‌లో చేరి తన పోరాట పటిమను చాటారు. పార్టీలో ఈటల దూకుడు వెనుక భారీ స్కెచ్ ఉందని ప్రచారం జరుగుతోంది. ఈటల రాజేందర్ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిని ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు పార్టీ చీఫ్‌గా కిషన్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన ఢిల్లీలోనే బిజీ అయిపోయారు. ఆయన కేంద్ర మంత్రి కావడంతో రాష్ట్ర చీఫ్ పదవి మరొకరికి ఇచ్చేందుకు అధిష్టానం సిద్ధమైంది. అయితే ఎప్పటి నుంచో బీజేపీ కొత్త చీఫ్ నియామకం రాబోతున్నారని ప్రచారం జరుగుతూనే ఉంది. కానీ ఇంతవరకు ఎవర్నీ నియమించలేదు.


12 లో


- స్థానిక సంస్థల ఎన్నికలనేపధ్యంలో రాష్ట్ర అధ్యక్ష తప్పనిసరి!?
- ఎవరికివ్వాలనేదా నిపై అధిష్టానం తీవ్ర కసరత్తు
- అధ్యక్ష పదవిపై కన్నేసిన పలువురు కీలక నేతలు!

# ఎపికి రూ.1,036 కోట్లు.. తెలంగాణకు రూ.416.80 కోట్లు..

## పలు రాష్ట్రాలకు కేంద్రం వరదసాయం

న్యూఢిల్లీ,అక్టోబర్1(ప్రజాజ్యోతి): దేశ వ్యాప్తంగా వరద ప్రభావిత ప్రాంతాలకు కేంద్ర హోం శాఖ రూ.5,858.60 కోట్లు విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వ వాటాలో భాగంగా స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎస్‌డీఆర్‌ఎఫ్), నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎన్‌డీఆర్‌ఎఫ్) అడ్వాన్స్ నుంచి 14 రాష్ట్రాలకు ఈ మేరకు హోంశాఖ నిధులు మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర బృందాలు.. నష్టాన్ని అంచనా వేస్తూ ఇచ్చిన నివేదిక మేరకు తక్షణసాయంగా ఈ నిధులు కేటాయించింది. కేంద్ర బృందాల నుంచి పూర్తిస్థాయి నివేదిక వచ్చిన తర్వాత మరిన్ని నిధులు మంజూరు చేయనున్నట్లు హోంశాఖ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌కు రూ.1,036 కోట్లు, తెలంగాణకు రూ.416.80 కోట్లు మంజూరు చేసింది. అత్యధికంగా మహారాష్ట్రకు 1,492 కోట్ల వరద సాయం ప్రకటించింది.

# హైదరాబాద్‌లో డీజే సౌండ్‌లపై నిషేధం

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు
- ఉత్తర్వులు ఇచ్చిన కమిషనర్ సీవీ ఆనంద్



హైదరాబాద్,అక్టోబర్1(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో డిజె సౌండ్‌లపై పోలీసులు నిషేధం విధించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఊరేగింపులు, వేడుకల సందర్భంగా విపరీత శబ్ద కాలుష్యానికి దారి తీస్తున్న డీజేలపై హైదరాబాద్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. డీజే సౌండ్ కారణంగా ఇబ్బందులు పడుతున్నామని 100కు భారీ సంఖ్యలో ఫిర్యాదులు రావడంతో సమీక్షించిన పోలీసులు.. డీజేలపై నిషేధం విధించాలని నిర్ణయించారు. ఈ మేరకు హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. నగర పరిధిలో మిగతా 12లో..

# నేటినుంచి ఉభయ రాష్ట్రాల్లో స్కూళ్లకు సెలవులు

## తిరిగి 14న తెరుచుకోనున్న పాఠశాలలు

అమరావతి/హైదరాబాద్,అక్టోబర్1(ప్రజాజ్యోతి): ఉభయ తెలుగు రాష్ట్రాల్లో స్కూళ్లకు బుధవారం నుంచి దసరా సెలవులు ప్రారంభం కానున్నాయి. బుధవారం అక్టోబర్ 2న గాంధీజయంతి కాగా, 3 నుంచి సెలవులు ప్రకటించారు. తిరిగి 14న స్కూళ్లు తెరచుకోనున్నాయి. ఇదే క్రమంలో ఏపీలో పాఠశాలలకు దసరా మిగతా 12లో..

# మూసీ ఇళ్ల కూల్చివేత మొదలు

## ఖాళీచేసిన వారి ఇళ్ల కూల్చివేత ప్రారంభం

## పోలీస్ బందోబస్తు మధ్య కొనసాగుతున్న పనులు

## ఖాళీ చేసిన వారిని డబుల్ ఇళ్లకు తరలింపు

హైదరాబాద్,అక్టోబర్1(ప్రజాజ్యోతి): మూసీ పరివాహక ప్రాంతాల్లో కూల్చివేతలు మొదలయ్యాయి. చాదర్‌ఘాట్ శంకర్ నగర్ బస్తీలో కూల్చివేతలను మంగళవారం ఉదయం అధికారులు ప్రారంభించారు. ఇళ్ళు ఖాళీ చేసిన వాటిని అధికారులు కూల్చివేస్తున్నారు. ఎలాంటి అవాంతరాలు జరుగకుండా భారీగా పోలీసులను మోహరించారు. దాదాపు 140 ఇళ్లు ఖాళీ అయ్యాయి. ఇళ్లు ఖాళీ చేసిన వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించినట్లు సమాచారం. ఈ క్రమంలో మలక్‌పేట పరిధిలోని శంకర్‌నగర్‌లో మూసీ రివర్‌బెడ్‌లోని ఇళ్ల కూల్చివేతలను అధికారులు చేపట్టారు. ఇక్కడ స్వచ్ఛందంగా ఖాళీ చేసిన నిర్వాసితుల ఇళ్లను కూల్చివేస్తున్నారు. వీధులు ఇరుకుగా ఉండటంతో కూలీల సహాయంతో కూల్చివేతలు కొనసాగిస్తున్నారు. నిర్వాసితులను రెండు పడక గదుల ఇళ్లకు తరలిస్తున్నారు. నిర్వాసితుల సామగ్రి తరలింపునకు వాహనాలను ఏర్పాటు చేశారు. మరోవైపు అంబర్‌పేట్ నియోజకవర్గం గోల్నాక డివిజన్ తులసి రామ్ నగర్‌లో మూసీ పరీవాహక ప్రాంత వాసులను భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించనున్నారు. ఈ కూల్చివేతలపై స్థానిక మిగతా 2లో..



# మూసీ ప్రక్షాళన పేరుతో లూటీ

- పేదల కలలను చిదిమేస్తున్నారు
- ఇక్కడ పేదల గృహాలను కూల్చేస్తున్నారు
- శిథిలాలతో జీవితాలను వెతుక్కుంటున్నారు
- మండిపడ్డ బిఆర్ఎస్ నేత కేటీఆర్
- ముషీరాబాద్‌లో కేటీఆర్‌ను అడ్డగించిన కాంగ్రెస్
- మూసీ బాధితులకోసం వెళుతుండగా అడ్డగింత
- ఎమ్మెల్యేలతో కలసి అంబర్‌పేటలో పర్యటన
- బాధితులకు భరోసా ఇచ్చిన బీఆర్ఎస్ నేతలు
- మూసీ పేదలకు అండగా ఉంటాం
- ఇళ్లు కోల్పోతామని అధైర్య పడొద్దు
- అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ భరోసా

హైదరాబాద్,అక్టోబర్1(ప్రజాజ్యోతి): మూసీ ప్రక్షాళన పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సర్వే, కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. హైదరాబాద్‌లో లక్షలాది మందికి నిద్రలేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడు ఇండ్లు కూల్చుతరోనని ప్రజలు ఆవేదనలో ఉన్నారని చెప్పారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని గోల్నాక పరిధి తులసీరామ్ నగర్‌లో మూసీ ప్రాంత వాసులను మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, సుధీర్ రెడ్డితో కలిసి కేటీఆర్ పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు ఓట్లు వేసిన వారిపై సీఎం మిగతా 2లో..

# శాసనమండలి చీఫ్‌విప్‌గా మహేందర్ రెడ్డి

## 4న విప్‌గా బాధ్యతలు స్వీకరణ



వికారాబాద్,అక్టోబర్1(ప్రజాజ్యోతి): పార్లమెంటు ఎన్నికలకు ముందుగానే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డికి శాసనమండలి చీఫ్ విప్‌గా బాధ్యతలు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుంచి మహేందర్‌రెడ్డి విప్‌గా బాధ్యతలు చేపట్టలేదు. అయితే బుధవారం పితృపక్షం అమావాస్య మిగతా 12లో..

# భద్రతపై ఇచ్చిన హామీలపై కానరాని చర్యలు

## సిఎం మమతా బెనర్జీ చర్యలపై వైద్యుల అనుమానం

## మరోమారు ఆందోళనకు దిగిన జూనియర్ డాక్టర్లు

కోల్‌కతా,అక్టోబర్1(ప్రజాజ్యోతి): కోల్‌కతలాలో జూనియర్ వైద్యులు మరోమారు ఆందోళనకు దిగారు. జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనకు సంబంధించి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఇటీవల నిరసనలు తెలిపిన మిగతా 12లో..

# మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ను తెచ్చిందే బీఆర్ఎస్

- మూసీలో అక్రమ కట్టడాలను గుర్తించాలని కేసీఆర్ ఆదేశించలేదా?
- మూసీ ప్రక్షాళనపై విపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాయి
- మంత్రి శ్రీధర్‌బాబు కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్,అక్టోబర్1(ప్రజాజ్యోతి): మూసీ ప్రక్షాళన విషయమై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలకు మంత్రి శ్రీధర్ బాబు గట్టి కౌంటర్ ఇచ్చారు.

మిగతా 12లో..

# ముగిసిన బిజెపి రైతుదీక్ష

## కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నేతల మండిపాటు



హైదరాబాద్,అక్టోబర్1(ప్రజాజ్యోతి): సోమవారం ఇందిరా పార్క్‌లో బీజేపీ చేపట్టిన 24 గంటల రైతు హామీల సాధన దీక్ష ముగిసింది. సోమవారం రాత్రి దీక్ష శిబిరంలోనే నిద్రపోయిన బీజేపీ నేతలు తిరిగి మంగళవారం ఉదయం దీక్ష ప్రారంభించారు. 24 గంటలపాటు సాగిన ఈ దీక్షలో పాల్గొన్న బీజేపీ కీలక నేతలు.. ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఈ క్రమంలో బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. వ్యవసాయ శాఖ మంత్రికి వయసు అయిపోయిందని, ప్రభుత్వాన్ని మేల్కొలిపేలా దీక్ష సాగిందని అన్నారు. మిగతా 12లో..

## శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబురాలు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి): మంచిర్యాల పట్టణంలో గల శ్రీ చైతన్య పాఠశాలలలో మంగళవారం రోజన నిర్వహించిన ముందస్తు బంతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు



బతుకమ్మ పాటలు, ఆటలతో సంబరాలు జరుపుకున్నారు. ముందుగా వివిధ రకాల పులతో 9 ఫీట్ల ఎత్తులో బతుకమ్మను పేర్చి పూజించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యయులు జోబిన్ మాట్లాడుతూ పూలను దేవతగా భావించి పూజించే సంస్కృతి మన తెలంగాణల ప్రజలదని, ఇది ఎంతో గర్వకారణం అని కొనియాడారు. భవిష్యత్ తరాలకు తెలంగాణ యశ, భాష, సంస్కృతి, సాంప్రదాయాల గొప్పతనం తెలపటానికి పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రాజ్ కుమార్, ఇంచార్జిలు, జోనల్ పి.ఈ.టి రాజేందర్, ఎఓ విలాస్, ఉపాద్యాయులు పాల్గొన్నారు. పాఠశాల చైర్మెన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఎజిఎం అరవింద్, కి ఆర్డినేటర్ నాగరాజు తెలంగాణ ప్రజలకు, పాఠశాల ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు, తల్లిదండ్రులకు బతుకమ్మ, దసరా శుభ్జాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ప్రతిజ్ఞ

ఉట్నూర్ అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి): ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉట్నూర్ నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చేరాల లక్ష్మణ్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో భాగంగా



ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజంలో వారు చేయవలసిన సేవలు మరియు సమాజంలో వారి పాత్ర గురించి ప్రిన్సిపాల్ ధనరాజు విద్యార్థులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్ సువర్ణ శ్రీలత గణేష్ వినోద్ తిరుపతి సుజాత సవిన్ దశరథ్ రూప శివ ప్రసాద్ మరియు అద్యాపకెత్రులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ అధ్యక్షులు మాజీ మంత్రిని సన్మానించిన ఆదిలాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్

ఉట్నూర్ అక్టోబర్ 01 ( ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని మాజీ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ స్వగృహంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ అధ్యక్షులు మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్ ని జనార్ధన్ రాథోడ్ శాలువాతో సన్మానించడం జరిగింది.



తదనంతరం బంజారాల సమస్యలు మరియు తిరుమల తిరుపతి దేవస్థానంలో హథిరాం బాబాజీ మఠం సమస్యలపై చర్చించడం జరిగింది. వారితోపాటు ఆదిలాబాద్ జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ అధ్యక్షులు రెడ్డి నాయక్ తదితరులు ఉన్నారు.

## డిజిటల్ కార్డుల అమలుకు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

నిర్మల్ జిల్లా ,అక్టోబర్1 . (ప్రజాజ్యోతి ). మంగళవారం సాయంత్రం హైదరాబాదు నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారితో కలిసి రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాల కలెక్టర్లకు పైలెట్



ప్రాజెక్టుపై మంత్రి దిశా నిర్దేశం చేశారు. నూట పంతొమ్మిది నియోజకవర్గాల్లోని ఏదైనా ఒక ఊరు లేదా మునిసిపాలిటీలోని ఒక వార్డుని ఎంచుకొని రోజుకు 30 నుండి 40 ఇండ్ల చొప్పున ఈనెల మూడవ 3 నుండి 8 వ తేది వరకు సర్వే చేయాలని సూచించారు. సర్వే బృందాలలో నలుగురు ఆఫీసర్లు ఉండే విధంగా టీం ను నియమించాలని, అందులో ఎంపీడీవో లేదా తహసీల్దార్ స్థాయి అధికారి టీం లీడర్ గా ఉండాలని, వీరిపై ఆర్డీవో స్థాయి అధికారి సూపర్వైసింగ్ చేయాలని ఆదేశించారు. ఈ సర్వేలో భాగంగా ప్రతి ఇంటిలోని ప్రతి కుటుంబ సభ్యుని పూర్తి వివరాలు సేకరించాలని ఒక కుటుంబానికి 10 అంకెలతో కూడిన ఐడెంటిటీ నెంబర్ను, కుటుంబంలోని ఒక్కొక్క సభ్యునికి 11 అంకెలతో కూడిన ఐడెంటిటీ నెంబర్ను కేటాయిస్తారని అన్నారు. అధికారులు పూర్తి అప్రమత్తతతో ఏ విధమైన పొరపాట్లు జరగకుండా ఈ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకి నోడల్ ఆఫీసర్ గా అడిషనల్ కలెక్టర్ స్థాయి అధికారి వ్యవహరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల కలెక్టర్ల తో పాటు వివిధ జిల్లా అధికారులు కూడా పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, డిజిటల్ కార్డుల అమలు సర్వేను పగడ్బందీగా చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో అధికారుల బృందాలు ప్రతి ఇంటి వివరాలను సేకరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు పైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డిఆర్వో భుజంగరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాహుబలి చిత్ర సన్నివేశాన్ని గుర్తుతెస్తున్న హైడ్రా తీరు...

**అప్పుడు అనుమతులు ఇప్పుడు కూల్చివేతలా?**


**అనుమతులిచ్చిన అధికారులను ఎందుకు వదిలేస్తున్నట్లు?**

**పేదలే ప్రభుత్వ భూములు అక్రమించారా...**

**హైడ్రా లక్ష్యం పేదల ఇండ్లేనా...**

**ఆశ్రయం కల్పించి ఆపై చర్యలు చేపట్టండి..**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, 01 (ప్రజా జ్యోతి): హైడ్రా తీరు చూస్తుంటే బాహుబలి చిత్రంలో సన్నివేశం గుర్తుకొస్తుంది. కాలకేయుడు మాహిష్మతి రాజ్యాన్ని ఆక్రమించడానికి వచ్చిన సందర్భంలో మాహిష్మతి రాజ్యానికి కాబోయే యువరాజులలో ఒకరైన భల్లాల దేవా, బాహుబలి ఇద్దరు తమ సైన్యంతో కాలకేయున్ని అంతమొందించి తమ ప్రజలను, రాజ్యాన్ని కాపాడుకోవాలనే ఉద్దేశంతో యుద్ధానికి బయలుదేరుతారు. రాజ్యాన్ని, ప్రజలను కాలకేయుడి నుండి రక్షించుకునే క్రమంలో జరిగే





పోరాటంలో బల్లాల దేవ తీరు బాహుబలి తీరు చిత్రం చూసిన తెలుగు ప్రజలకు సుపరిచితమే. భల్లాల దేవ తీరు కేవలం శత్రుసంహారం మీదే ఉంటుంది. అదే బాహుబలి తీరు శత్రుసంహారంతో పాటు ప్రజల రక్షణ మీద ఉంటుంది. ప్రస్తుతం మన రాష్ట్రంలో హైడ్రా తీరు చూస్తుంటే బాహుబలి చిత్రంలో భల్లాల దేవా క్యారెక్టర్ కి సరిపోతుంది అని అనుకోవడంలో ఎలాంటి సందిగ్ధం లేదు. ప్రజల గూడు, నీడ మరచి కేవలం కూల్చి వేతలే లక్ష్యంగా పనిచేస్తున్న తీరును తెలంగాణ ప్రజానీకం అంతా విమర్శిస్తుంది. ప్రభుత్వ భూములను రక్షించడం కోసమే హైడ్రా ఏర్పాటయిందని, భవిష్యత్ తరాలకు ఇది ఉపయోగకరంగా ఉంటుంది అని అధికారులు చెప్తున్న వారు ప్రవర్తించే తీరు మాత్రం అనేక విమర్శలకు దారితీస్తుంది. అక్రమ కట్టడాలు కూల్చివేయడం సరి అయిన పద్ధతే అయినప్పటికీ దానికి ఒక విధి విధానం అంటూ ఉండాలి. అక్రమ నిర్మాణం చేపట్టిన వారికి ఆశ్రయం కల్పించి, కొంత సమయం, వెసులుబాటు ఇచ్చి అప్పుడు అక్రమాలు కట్టడాలు కూల్చివేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని అనేకమంది అనుకుంటున్నారు. హైడ్రా తీరు కూడా ధనిక వర్గాన్ని వదిలిపెట్టి కేవలం బడుగు బలహీన, పేద వర్గాలే లక్ష్యంగా చేసుకొని పేదల ఇండ్లనే కూల్చివేస్తుందనే విమర్శ కూడా వినిపిస్తుంది. అంతేకాకుండా అప్పుడు అనుమతులు ఇచ్చిన అధికారుల ఊసే లేదు. అక్రమ కట్టడాలకు వారు ఎట్లా అనుమతి ఇచ్చారని, ఏ రకంగా అనుమతించారు. అమ్యమ్యాలు పుచ్చుకొని ఇచ్చారా లేదా అనే విషయమే మర్చిపోయి కేవలం పేద ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న హైడ్రా తీరు సరిగా లేదని మరికొందరి వాదన. మొన్న హైకోర్టు జడ్జి కూడా హైడ్రా తీరుపై చివాట్లు పెట్టిన విషయం అందరికీ విధితమే. ఏది ఏమైనా హైడ్రా తీరు అనేక విమర్శలకు దారితీస్తూ, పేదలను అనేక ఇబ్బందులకు గురిచేస్తుంది అని తెలంగాణ ప్రజలలో ఎక్కువ మంది మండిపడుతున్నారు. ప్రభుత్వం కానీ,హైడ్రా అధికారులు కానీ మొదట ఆశ్రయం కల్పించి ఆపై కూల్చివేతల ప్రక్రియ మొదలు పెట్టాలని ఎక్కువ సంఖ్యలో డిమాండ్లు వినిపిస్తున్నాయి.

## తెలంగాణ ఆడబిడ్డల ఆట షురూ...

**పూల పండుగ రానే వచ్చింది... పట్టణాలు విడిచి పల్లెల్లోకి రానున్న జనం...**

**వారం పది రోజుల పాటు ఊరంతా సందడే సందడి...**

**తొమ్మిది రోజులు ఆడబిడ్డల ఆనందానికి అవధులే లేవు....**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి): మరికొద్ది గంటల్లో తెలంగాణ ఆడబిడ్డలకు అత్యంత ఇష్టమైన బతుకమ్మ పండుగ సంబరాలు ప్రారంభం కాబోతున్నాయి. చిన్న, పెద్ద తేడా లేకుండా ఆడబిడ్డలందరూ బతుకమ్మ సంబరాల్లో పాల్గొని ఆనందంలో మునిగితేలుతారు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈ ఏడాది బతుకమ్మ సంబరాలు నేటితో ప్రారంభమై పదవ తారీకు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. దసరా సెలవులు ప్రారంభం కావడంతో పట్టణాలు విడిచి పల్లెల్లోకి జనాలు రావడంతో వారం పది రోజులపాటు ఊరంతా సందడి వాతావరణం నెలకొంటుంది. తొమ్మిది రోజులపాటు సాగే బతుకమ్మ సంబరాలలో అతివల ఆనందానికి అవధులే లేకుండా పోతుంది. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ మహిళలు బతుకమ్మ



చుట్టూ పాటలు పాడుతూ ఆనందపడతారు. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై చివరి రోజైన సద్దుల బతుకమ్మ తో బతుకమ్మ సంబరాలు ముగుస్తాయి. ఈ తొమ్మిది రోజులపాటు బతుకమ్మను మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ అని, అటుకుల బతుకమ్మ అని, అలిగిన బతుకమ్మ అని,నాన బియ్యం బతుకమ్మ అని, ముద్దపప్పు బతుకమ్మ అని వివిధ రకాలుగా పిలుస్తారు. బతుకమ్మను ప్రకృతి దైవంగా కొలుస్తూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని కోరుకుంటూ వివిధ రకాల పాటలు పాడుతూ తొమ్మిది రోజులపాటు పండుగను అత్యంత ఆనందంగా జరుపుకుంటారు. బతుకమ్మ పండుగ అంటేనే తెలంగాణ ఆడబిడ్డలలో ఎనలేని సంతోషాన్ని తెస్తుంది. కుటుంబ సభ్యులు మొత్తం ఆనంద డోలికల్లో మునిగి తేలుతూ ఈ పండుగను జరుపుకుంటారు. మెట్టింటికి వెళ్లిన ఆడబిడ్డలు పుట్టింటికి రావడంతో తల్లిదండ్రులతో పాటు అన్నదమ్ములు, అక్క చెల్లెలు కుటుంబ సభ్యులందరూ సంతోషంలో మునిగితేలుతూ, వ్యక్తిగత జీవితంలో ఎన్ని కష్టాలు ఉన్నా వాటన్నింటిని మర్చిపోతూ తొమ్మిది రోజులపాటు సంబరంగా బతుకమ్మ పండుగ జరుపుకోవడం చాలా సంతోషదాయకం. కొత్త బట్టలు ధరించి వాడలోని ఆడబిడ్డలందరూ ఒక దగ్గర బతుకమ్మలు సమూహంగా పెట్టుకొని వారి కష్టసుఖాలను పంచుకుంటూ ఆటపాటలతో తమ కష్టాలు మర్చిపోతూ సంతోషగడియలు గడుపుతారు.



బతుకమ్మను తీరొక్క పూలతో పేర్చి బహు సుందరంగా తయారు చేస్తారు. చివరి రోజైనా సద్దుల బతుకమ్మ రోజు వివిధ రకాల పిండి వంటలతో నైవేద్యాలు తయారు చేసుకొని బతుకమ్మను సాగనంపుతూ పోయి రావమ్మా బతుకమ్మ, మళ్లీ రావమ్మా బతుకమ్మ అంటూ బతుకమ్మను సాగనంపి తయారు చేసుకున్న పిండి పదార్థాలను ఒకరికొకరు ఇస్తినమ్మ వాయనం, పుచ్చుకుంటినమ్మ వాయనం అంటూ ఆప్యాయంగా పంచుకొని ఎవరి ఇండ్లలోకి వారు ఆనందంగా చేరుకోవడంతో బతుకమ్మ పండుగ సంబరాలు ముగుస్తాయి.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

బోథ్, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి) బోథ్ మండలం సోనాల గ్రామంలోని వివేకానంద పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ





సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహజ సిద్ధమైన వివిధరకాల పూలతో బతుకమ్మలను పేర్చి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి కోలాటాలు వేస్తూ నృత్యాలను చేశారు. ముఖ్యంగా విద్యార్థులు చాలా ఉత్సాహంతో కోలాహలంగా కోలాటాలు వేస్తూ బతుకమ్మ పాటలను ఆలపిస్తూ బతుకమ్మ ఆడిన దృశ్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే ఈ వేడుకలో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణ చైతన్య, ఇస్తారి, శుద్ధోధన్ ఉపాధ్యాయులు, కాలనీలోని మహిళలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని వివాహిత మృతి..

ఉట్నూర్ అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి): ఉట్నూర్ మండలం హస్నాపూర్ (మారుగూడ)కు చెందిన వివాహిత కాజల్ (25) ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. హస్నాపూర్ కు చెందిన కాజల్కు ఐదేళ్ల కిందట మహారాష్ట్రకు చెందిన యువకుడితో వివాహమైంది. వీరికి సంవత్సరన్నర పాప ఉంది. భార్యాభర్తల గొడవలతో ఇద్దరు ఒక సంవత్సరం నుండీ వేరువేరుగా నివాసం ఉంటున్నారు. తాన పాపను భవిష్యతులో ఎలా పోషించుకోవాలని మనస్థాపంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉరేసుకొని మృతి చెందిందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు.ఉట్నూర్ ఎస్సై మనోహర్ తెలిపారు.



తెలంగాణ ప్రభుత్వం
షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ

ఎస్సీ వర్గీకరణపై అభిప్రాయాల సేకరణ

ఎస్సీ కేటగిరిలలో ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలుపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం, మంత్రివర్యులు శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది.

ఉపసంఘం క్షేత్రస్థాయి అభిప్రాయాలను సేకరించాలని నిర్ణయించింది. ఈ అభిప్రాయాలను 30.09.2024 నుండి స్వీకరించబడుచున్నవి.

ఎస్సీ వకీర్గకరణపై ఆయా కులాల ప్రతినిధులు, సంఘాలు, వ్యక్తులు తమ అభ్యర్థనలను, అభిప్రాయాలను అందచేయాలని కోరుచున్నాము.

వ్యక్తిగతంగా అభ్యర్థనలను ఎస్సీ అభివృద్ధి శాఖ కమీషనర్ కార్యాలయం, 3వ అంతస్తు, డి.ఎస్.ఎస్. భవన్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్ నందు అన్ని పనిదినాలలో ఉదయం 11.00 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు క్రింద తెలిపిన కార్యాలయ అధికారులకు ఇవ్వవచ్చును.

1. శ్రీ కె.కిషన్, ఉప సంచాలకులు - (టెలిఫోన్ నెం. 040-23391362)
2. శ్రీమతి ఎస్.సుబ్బలక్ష్మి, సహాయ సంచాలకులు - (టెలిఫోన్ నెం. 040-23391362)

ఆన్‌లైన్‌లో commr.scsubclassification@gmail.com కు ఈ మెయిల్ చేయవచ్చును.

ఎన్. శ్రీధర్, ఐ.ఎ.ఎస్.,
ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి,
ఎస్సీ అభివృద్ధి శాఖ

# మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన బీసీ ఐక్యవేదిక సభ్యులు

## మహాత్మ జ్యోతిబాపూలే బీసీ భవన్ కు 3 ఎకరాల స్థలాని కేటాయించి బీసీ భవన్ నిర్మించాలి: తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక సభ్యులు

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి):

తెలంగాణలో బీసీ కుల జన గణనతోపాటు అన్ని కులాల జన గణన చేపట్టాలని, ప్రతి నియోజకవర్గంలో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ భవన నిర్మాణం కొరకు మూడు ఎకరాల స్థలం కేటాయించి, బీసీ భవనం నిర్మించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ %డ% రవాణా శాఖ మంత్రివర్యులు పున్నం ప్రభాకర్ ను బీసీ ఐక్య వేదిక సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. బీసీల జన గణన చేపట్టిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి కుల జనగణన చేపట్టని యెడల 2024. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి, బీసీ కార్పొరేషన్ కు 2000 వేల కోట్ల బడ్జెట్ కేటాయించి బీసీలు ఆర్థికంగా ఎదిగేటట్లుగా కృషి చేయాలని కోరుతున్నాం. బీసీలకు చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం. రిజర్వేషన్ల కొరకై అసెంబ్లీలో తీర్మానం చేసి. కేంద్ర ప్రభుత్వానికి



పంపి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి చట్టసభల్లలో రిజర్వేషన్లు అమలు చేయాలి,గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాన్ని అందించే పథకాన్ని తీసుకురాగా గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు మహిళా సంఘాల ద్వారా అందించి లోన్లకు పావలా వడ్డీ స్వస్తి చెప్పి మహిళా సంఘాల ద్వారా వసూలు చేశారు అట్టి మహిళా సంఘాలకు తిరిగి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రితో విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు గౌడ్,రాష్ట్ర కోశాధికారి జి.రంగప్ప యాదవ్,బీసీ ఐక్య వేదిక ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు కె.రాజు,ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల అక్టోబర్ 01(ప్రజా జ్యోతి ప్రతినిధి):

ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం పట్టణ శివారులో నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న పనులు,వాటి పురోగతిపై వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సంధ్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,అసంపూర్తిగా ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కళాశాల వసతులకు అనుగుణంగా,జి ప్లస్ వన్ నిర్మాణం పూర్తి చేయాలని,తరగతి గదులు, ల్యాబ్‌లు మొదలైన విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ప్రాజెక్ట్ మ్యాప్ ద్వారా ప్రాజెక్ట్ వివరాలను కలెక్టర్ పరిశిలించారు.పనులు అన్ని నిర్దేశిత ప్రమాణాల ప్రకారం,నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అంతకు ముందు పాత ఎస్పీ కార్యాలయం,గంజిపేటలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నర్సింగ్ కళాశాలను సందర్శించి,అన్ని తరగతులు, ల్యాబ్‌లు పరిశీలించారు. విద్యార్థులు



ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కళాశాలలో 300 మంది విద్యార్థులు ఉన్నారని, ద్వితీయ మరియు తృతీయ సంవత్సరాల విద్యార్థులు పాత ఎస్పీ కార్యాలయంలో ఉంటుండగా,మొదటి సంవత్సరం విద్యార్థులు గంజిపేటలో ఉంటున్నారని ప్రిన్సిపాల్ వివరించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించి,వారికి మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రిన్సిపాల్,సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలను వివరించారు.కొత్త ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణం కొద్ది నెలల్లో పూర్తవుతుందని, అప్పటి వరకు కొత్త బ్యాచ్ నర్సింగ్ విద్యార్థులకు గంజిపేటలో తాత్కాలికంగా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని,నిర్మాణం పూర్తయ్యాక అన్ని మౌలిక వసతులతో కూడిన కొత్త ప్రాంగణానికి విద్యార్థులను తరలించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతమ్మ ,టి. జి ఎం ఎస్ ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జైపాల్ రెడ్డి,ప్రాజెక్టు మేనేజర్ సురేష్,ఎ.ఈ రహీముద్దీన్,కళాశాల సిబ్బంది,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పిడిఎస్ బియ్యం పట్టివేత

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 01:

అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం జింకలపల్లి గ్రామం పద్మావతి శ్రీనివాస్ రైస్ ఇండస్ట్రీ లో అక్రమంగా108 బ్యాగులు అంటే 50 కింటాలు బియ్యం అక్రమంగా నిల్వ ఉంచడం జరిగింది.01,10,2024 ఉదయం 7,గంటలకు పూర్తి సమాచారంతో సివిల్ డిపార్ట్మెంట్ తనిఖీ చేసిన అనంతరం బియ్యమును సీజ్ చేయడం జరిగింది.సివిల్ సప్లై ఆఫీసర్ పి, మహారాశి ఫిర్యాదు మేరకు రైస్ మిల్ ఓనర్ చల్లా ప్రకాష్ పై ఇటిక్యాల ఎస్ఐ ఎఫ్ఐఆర్ చేయడం జరిగింది.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 01:

అలంపూర్ ఉండవెల్లి మండల పరిధిలోని బొంకూర్ గ్రామంలో,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బంతిపూలతో బతుకమ్మలను పేర్చారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మద్దిలేటి, రమణమ్మ,సాయిబాబు,జయశిల,పుష్పావతి, పెద్దయ్య, రమ్య,శ్రీనివాసులు, సురేష్,వెంకటేష్,రోహిత్,తదితరులు పాల్గొన్నారు.



# మనసు సమాజం.. స్వచ్ఛంగా ఉండాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు

నాగర్ కర్నూల్ అక్టోబర్ 1( ప్రజా జ్యోతి ప్రతినిధి)

మహాత్మాగాంధీ ఆశించిన స్వచ్ఛభారత్ కల సాకారం కావాలంటే సమాజంతో పాటు ప్రతీ వ్యక్తి మనసు కూడా స్వచ్ఛంగా ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రాజేష్ బాబు అన్నారు.రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు, అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు ఆవరణలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జిల్లా కోర్టు నుంచి ర్యాలీగా బయలుదేరి మునిసిపల్ పార్క్ వద్ద ఉన్న మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ...మహాత్మా గాంధీజీ కలలు కన్న భారత దేశాన్ని ముందుకు సాగి పోవాలంటే యువత ముందు ఉండాలని ఆయన సూచించారు.

ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పై దృష్టి పెట్టాలని కోరారు.కేవలం ఒక్కరోజు మాత్రమే కాకుండా ప్రతీరోజు స్వచ్ఛత కోసం కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో మిగతా న్యాయమూర్తులతో కలిసి శుభ్రం చేశారు.సినియర్ సివిల్ జడ్జి సబితమాట్లాడుతూ...ప్రజలందరూ మహాత్మా గాంధీజీ ఆదర్శంగా తీసుకొని, ముందుకు పోతే దేశం ప్రపంచ దేశాల మన భారత దేశం ఒక మోడల్ దేశం అవుతుందని ఆమె తెలిపారు. న్యాయమూర్తులు సబిత, మౌనిక, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.






## పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనములకు అర్హులైన ఎస్సీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి:జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి: డి.సరోజ

గద్వాల అక్టోబర్ 01(ప్రజా జ్యోతి ప్రతినిధి):

గద్వాల జిల్లా యందు 2024-25 విద్యా సంవత్సరం గాను పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనములకు అర్హులైన ఎస్సీ విద్యార్థిని/విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి డి.సరోజ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపకార వేతనాలకు ఆదాయ పరిమితి రూ.2,00,000నుండి రూ.2,50,000 పెంచినట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా నూతన విధివిధానాలను “ఈ-పాస్” వెబ్సైట్ నందు మార్పు చేసినట్లు తెలిపారు. మొదటగా విద్యార్థి ఇంటర్నెట్ నందు ఎస్ఎస్సి,ఆధార్ కార్డు వివరాలతో తాత్కాలిక ఈ-పాస్ ఐడి 12 అంకెలతో ఇవ్వబడుతుందని,ఎస్ ఎస్ సి మెమోలో ఉన్న వివరాలు ఆధార్ వివరాలకు సరిగ్గా లేని పిదప దగ్గరలో ఉన్న మీ సేవ కేంద్రాల్లో ఆధార్ వివరాలు సరి చేసుకోవాలని అన్నారు. తదుపరి ఈ -పాస్ ఐడి నెంబర్ తో దగ్గరలోని మీసేవ కేంద్రం వద్ద బయోమెట్రిక్ వేయవలసి ఉంటుందని, బయోమెట్రిక్ అనంతరం విద్యార్థి ఇంటర్నెట్ సెంటర్ ను సంప్రదించి పూర్తిస్థాయిలో నమోదు పూర్తి చేసి తర్వాత సంబంధిత కళాశాలలో సమర్పించాలని,ఈ విషయాన్ని ప్రభుత్వ,ప్రైవేట్ కళాశాల ప్రిన్సిపల్ మరియు యాజమాన్య ప్రతినిధులు తమ విద్యార్థులకు నమోదు ప్రక్రియ పైన అవగాహన కల్పించాలని ఆమె కోరారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని లయన్స్ క్లబ్ సేవా భవనం



నందు లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో లయన్ డీవీ చారి అధ్యక్షతన లయన్ అనుగొండ శ్రీనివాసులు విజన్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ సహకారంతో మెగా కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. దాదాపు 50మంది వరకు కంటి చికిత్స కోసం హాజరు కాగా, పరీక్షించి కంటి శస్త్రచికిత్స అవసరం ఉన్న 30 మందిని ఆపరేషన్ కోసం పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా ఉచిత కంటి వైద్య శిబిరం ఉంటుందని, మక్తల్ ప్రాంత వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీంతోపాటు మాజీ మంత్రి, మాజీ లయన్స్ చార్టర్ ప్రెసిడెంట్ స్వర్గీయ ఎల్లారెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేడు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం నేడు మహాత్మా గాంధీజీ జయంతి పురస్కరించుకుని వాసవీ ఆలయం వద్ద గాంధీ విగ్రహానికి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డీవీ చారి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తామని తెలిపారు దీంతోపాటు అమావాస్య సందర్భంగా అనుగొండ శ్రీనివాసులు సహకారంతో ఆంజనేయ స్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఉంటుందని, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి అంజన్ ప్రసాద్,కట్టా వెంకటేష్, మఠం వాదిరాజ్, మామిళ్ల పృథ్వీరాజ్,కంటి వైద్య నిపుణులు ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## దసరాకు 649 ప్రత్యేక బస్సులు

### -ఆర్ ఎం. రమాదేవి



నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి-అక్టోబర్1:

దసరా పండుగ సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని 10 డిపోల నుంచి 649 ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆర్ ఎం.రమాదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.గద్వాల డిపో నుండి89, కల్వకుర్తి డిపో నుండి 67,కొల్లాపూర్ నుండి 58, మహబూబ్ నగర్ డిపో నుండి 69,నాగర్ కర్నూల్ డిపో నుండి 53,వనపర్తి డిపో నుండి 95 95,నారాయణపేట డిపో నుండి 54,షాద్నగర్ డిపో నుండి 59 బస్సు లు,అచ్చంపేట డిపో నుండి అత్యధికంగా 105 బస్సులు నడుస్తాయని,వీటితోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూడా ప్రత్యేక బస్సులు నడుస్తాయని అన్నారు. ఈ బస్సులు అక్టోబర్ 1 నుండి ప్రారంభం అయి అక్టోబర్11వరకు డుస్తాయని ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఎం తెలిపారు.

## ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పరిశీలించిన: జిల్లా కలెక్టర్

నాగర్ కర్నూల్ అక్టోబర్1( ప్రజా జ్యోతి ప్రతినిధి)

ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. లేఔట్ రెగ్యులేషన్ స్కీమ్ లో భాగంగా గతంలో ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న బండారి జయమ్మ ప్లాటును జిల్లా కలెక్టర్



అధికారులతో కలిసి ఆయన మంగళవారం పరిశీలించారు. నాగర్ కర్నూలు మున్సిపాలిటీ పరిధిలోని కొల్లాపూర్ చౌరస్తా సమీపంలోని సర్వేనెంబర్ 73 నందు ప్లాట్ నెంబర్ 35 ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. పంచాయతీ సెక్రటరి శశికళను ప్లాటు వివరాలు, ఈసీ వివరాలను అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సంబంధిత దరఖాస్తులను అధికారులందరూ క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన దరఖాస్తుల్లో న్యాయబద్ధంగా ఉన్న దరఖాస్తులను వెంటనే ఆమోదించాలని సూచించారు ఎల్.ఆర్.ఎస్ పథకం కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, అధికారులు ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేసేందుకు నిర్దేశించుకున్న ప్రణాళిక మొదలగు వివరాలను న్యాయపరమైన చిక్కులను జాగ్రత్తగా పరిశీలించి దరఖాస్తుల రెగ్యులరేషన్ ప్రక్రియకొనసాగించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ వరలక్ష్మి, ఏడబ్ల్యూఓ వెంకన్న ఎంపీఓ భరత్,

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### -ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేశ్ రెడ్డి

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి-అక్టోబర్ 1:

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.మంగళవారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్ద ముద్దునూరు గ్రామంలో గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి శ్రీరామ మిల్క్ పార్లర్ ఎమ్మెల్యే ప్రారంభించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఆదుకునేందుకు అనేక రుణాలను మంజూరు చేయడం జరిగిందని డ్వాక్రా రుణాలతో వివిధ కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని గ్రామంలో పదిమందికి ఉపాధి కల్పించడంతో పాటు ఆర్థికంగా కుటుంబాలకు అండగా ఉండి ఇతరులకు సహకారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజాప్రతినిధులు, నాయకులు,మాజీ ఎంపిటిసి రమణరావు,మాజీ సర్పంచ్ స్వామి,శ్రీకాంతరావు,భగవంతు,శ్రీను, తదితరులు పాల్గొన్నారు..




## ఎస్ఐ ని సన్మానించిన మాజీ వైస్ ఎంపీపీ వీరన్న



గద్వాల అక్టోబర్ 01(ప్రజా జ్యోతి ప్రతినిధి):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రానికి ఇటీవల బదిలీపై వచ్చిన ఎస్సై నందికర్ ను పూల బొకే, శాలువాతో మల్దకల్ మండల మాజీ వైస్ ఎంపీపీ వీరన్న సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వీరన్న మాట్లాడుతూ,ఉద్యోగ విధి నిర్వహణలో స్థాన చలనం సహజమే.ఇందులో భాగంగా మల్దకల్ మండల కేంద్రానికి వచ్చిన ఎస్ఐ నందికర్ కి శుభాభినందనలు తెలియజేశారు.వీరితోపాటు ధర్మరాజు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ... బతుకమ్మ ఉయ్యాలో

* తెలంగాణ పల్లెల్లో బతుకమ్మ సందడి.....
* టి నుండి బతుకమ్మ పండుగ వేడుకలు ప్రారంభం.....



**తొర్రూరు, అక్టోబర్ 1 ( ప్రజా జ్యోతి)** బతుకమ్మ.... బతుకమ్మ ఉయ్యాలో.... బంగారు గౌరమ్మ ఉయ్యాలో.... నేటి నుండి తొమ్మిది రోజులపాటు ఈ బతుకమ్మ పాటలతో తెలంగాణ పల్లెలు మారు మ్రోగనున్నాయి. తెలంగాణ ప్రాంత ప్రజలకు ప్రధానంగా మహిళలు, యువతులకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మ పండుగ వేడుకలు బుధవారం నుండి ప్రారంభం కానున్నాయి.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రధాన ప్రత్యేకతగా నిలిచే బతుకమ్మ వేడుకలను, సాంప్రదాయాలను ముందు తరాలకు అందిస్తూ తెలంగాణా వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో మహిళలు బుధవారం ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభించనున్నారు. మహాలయ అమావాస్య రోజు ఎంగిలి పూల బతుకమ్మ తో మొదలయ్యే ఈ బతుకమ్మ వేడుకలు తొమ్మిది రోజులు ఘనంగా కొనసాగి సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. మహిళలు బతుకమ్మ పండుగ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. బతుకమ్మ సంబరాల్లో భాగంగా మహిళలు బతుకమ్మలను ప్రకృతిలో లభించే తీరొక్క పూలతో పేర్చి సుందరంగా అలంకరిస్తారు. గ్రామాల్లోని పెద్దచెరువు ప్రధాన కూడళ్లలో బతుకమ్మ పాటలతో, కోలాటం ఆటలతో సందడి చేస్తారు.

## ప్రైవేటు యాజమాన్య పాఠశాలల ప్రధనోపాధ్యాయుల సమావేశం



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, అక్టోబర్ 01 ( ప్రజాజ్యోతి ) :** స్టేషన్ ఘనపూర్ మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యా శాఖ అధికారి కొమురయ్య ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని ప్రైవేటు యాజమాన్య పాఠశాలల ప్రధనోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య మాట్లాడుతూ యూ డి ఐ ఎస్ ఈ ప్లస్ డ్రాప్ బాక్స్ లోని విద్యార్థిని విద్యార్థులను త్వరగా పూర్తి చేయాలని అలాగే టీచర్ ఎర్రర్స్ లను పూర్తి చేయాలని తెలిపారు. దసరా పండుగ సెలవులల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ తరగతులు నిర్వహించరాదని, ప్రభుత్వ మరియు విద్యా శాఖ అధికారుల ఆదేశాలను తూచ తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు. ఒకవేళ సెలవు లల్లో కూడా తరగతులు నిర్వహిస్తే జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల సూచనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యమంలో ప్రయివేట్ యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యయులు సంజీవ రెడ్డి, శ్రీధర్, సతీష్ రెడ్డి, మల్లేశం, జోసఫ్, సరళ, శ్రీనివాస్ , వీల్ ఫోల్డ్, స్వప్న, శివతేజ, ఉపాద్యాయులు రాము, శ్రీనివాస్, కమలాకర్ ఎమ్మార్సీ సిబ్బంది గిరి, సునీత, లవన్ , జ్యో తి, శ్రీలత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాబురావు కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ సలహాదారుడు



**ఇనుగుర్తి అక్టోబర్ 01(ప్రజా జ్యోతి):** మండలానికి చెందిన జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ నాయకులు గుజ్జునూరి బాబురావు భార్య రామతార(55) సోమవారం గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి వారి స్వగృహానికి చేరుకొని మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం శోకసంద్రంలో మునిగిన గుజ్జునూరి బాబురావు కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గాయత్రి గ్రానైట్స్ కంపెనీ అధినేత వద్దిరాజు కిషన్,కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిన్నాల కట్టయ్య,టిపిసిసి మెంబర్ ధస్రు నాయక్,గంజి రాజేందర్ రెడ్డి,గంజి శ్రీనివాస్ రెడ్డి,దార్ల రామ్మూర్తి,జాటోత్ రాంజీ,పలు పార్టీల నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండలంలో మంత్రి సీతక్క పర్యటనను విజయవంతం చేయాలి

*మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ పిలుపునిచ్చారు.

**పర్వతగిరి, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి)** ఈ నెల 3న పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అలియాస్ ధనసరి అనసూయ, వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, టేస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్రావు వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలంలో పర్యటించనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సింగల్ జడ్పీ కో ఆప్షన్ ఎండి సర్వర్, ఎస్టి సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, మండల ఎస్సీ సెల్ నాయకులు కనకరాజు, కొంకపాక, కల్లెడ, పర్వతగిరి, గోరుగుట్టు తండాల గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పసునూటి న్యూరో కేర్ ఆస్పత్రి ప్రారంభం

- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొండా సురేఖ




**వరంగల్ సిటీ, అక్టోబర్ 01(ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలోని కొత్తవాడ 80 ఫీట్ల రోడ్డులో అన్ని రకాల సౌకర్యాలతో, అత్యాధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటుచేసిన పసునూటి న్యూరో మల్టీ కేర్ ఆస్పత్రిని మంగళవారం అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఆస్పత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆసుపత్రి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య చికిత్సలు అందించి మన్నలను పొందాలని అన్నారు. నిర్వాహకులు డాక్టర్ గజ్జల అభిలాష్ మాట్లాడుతూ మెదడు, వెన్నెముకకు సంబంధించి అత్యాధునిక వైద్యం అందించేందుకు ప్రజలందరికీ అందుబాటులో కొత్తవాడలో ఆసుపత్రిని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. తమ ఆసుపత్రి ఆధ్వర్యంలో అత్యుత్తమ వైద్యులతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచిత మెడికల్ క్యాంపులు కూడా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పసునూటి న్యూరో క్లినిక్ డాక్టర్ గజ్జల అభిలాష్, డాక్టర్ ప్రియాంక మరియు గజ్జల శ్రీనివాస్, గజ్జల రామకృష్ణ, స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమార్, డా. ఎం మాధవి, డా. కరుణ శ్వేత, ఏ దిలీప్ కుమార్ నాయుడు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు



పాఠశాలల్లో పండుగలు మత సామరస్యానికి, ఐక్యతకు నిదర్శనం - ప్రిన్సిపాల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి

**భీమదేవరపల్లి అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి):** దసరా సెలవులు బుధవారం నుంచి ప్రారంభం కానుండడంతో మంగళవారం మండలంలోని ముల్కనూర్ ఎస్.ఆర్.కే స్కూల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో అలరింపజేశారు. విద్యార్థులు రంగురంగుల దుస్తులతో ఆకట్టుకున్నారు. మహిళ ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థినిలు బతుకమ్మ ఆడారు. స్కూల్లో స్పీకర్ల సహాయంతో బతుకమ్మ పాటలు పెట్టుకొని ఉత్సాహంగా పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడుతూ, పండుగలు మతసామరస్యానికి, ఐక్యతకు నిదర్శనం అని అన్నారు. పంచభూతాలలో ప్రకృతిని కాపాడి, దైవంగా భావించే పండుగలలో బతుకమ్మ పండుగ ప్రముఖమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం కవిత, ఉమామహేశ్వరి, శృతి, ఎం. అశ్విని, భీమేశ్వరి, జి. అశ్విని, అస్మా, అభిలాష్, రామకృష్ణ, శోభ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లహరి పాఠశాలలో బతుకమ్మ పండుగ ముందస్తు వేడుకలు

కరస్పాండెంట్ రవిచంద్ర.



**రాయపర్తి మండలం అక్టోబర్ 1 ప్రజా జ్యోతి.**మండల కేంద్రంలోని లహరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం బతుకమ్మ పండుగ ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కరస్పాండెంట్ రవిచందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి పండుగ బతుకమ్మ పండుగ అని ప్రతి మహిళ చిన్నారులు ఈ పండుగ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆడి పాడుకుంటారని తెలిపారు విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ఆయన అభినందించారు. ఈరోజు నిర్వహించిన దసరా బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న విద్యార్థులు పేర్లను తెలిపారు.పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు నిధి శ్రీ,, భానుప్రియ రాజేశ్వరి ఆయేషా మహిని, రక్షిత, అక్షయ రస్మిత శాన్విక త్రిపురేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు ఉమారాణి ఉపాధ్యాయులు మహేష్, సబితా ,స్వాతి భాగ్యలక్ష్మి, అన్నపూర్ణ స్వర్ణలత స్వాతి, జరిన షమీనా తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పిహెచ్ఎస్ గురిజాలలో కన్నుల పండుగగా బతుకమ్మ వేడుకలు



**నర్సంపేట/ప్రజాజ్యోతి** జెడ్పిహెచ్ఎస్ గురిజాల, ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ పండుగను కన్నుల పండుగగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జి రామచంద్ర రావు,మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర పండుగలలో రాష్ట్రమంతా తొమ్మిది రోజులు కన్నుల పండుగ జరుపుకునే గొప్ప పండుగ అని అభివర్ణించారు. తెలంగాణ పండుగలు జనజీవన స్రవంతి నుంచి ఆవిర్భవించాయని తెలంగాణ ప్రజల జీవనశైలిని తరతరాల సంస్కృతిని ప్రజల ఐక్యతను కుల మత వర్గ భేదాలు లేకుండా ప్రజలంతా కలిసిమెలిసి జరుపుకునేటువంటి పండుగలని పేర్కొన్నారు.బతుకమ్మ పండుగ ఆడబిడ్డలకు గౌరవం ఇచ్చే పండుగని ఈ పండుగ ను మన పాఠశాలలో జరుపుకోవడం సంతోషకరమైన విషయమని అన్నారు. గురజాల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ప్రాథమిక పాఠశాల విద్యార్థినులు కోలాహలంగా సాంప్రదాయ దుస్తుల లో వివిధ పాటలకి నృత్యాలను చేస్తూ ఆనందంగా జరుపుకున్నారు.చిన్నారుల నృత్యాలు గ్రామ ప్రజలను ఎంతగానో అలరించాయి,ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పార్థసారథి ఉపాధ్యాయులు,అర్పిత, చంద్రశేఖర్, సాదత్, చంద్రకళ,నాగరాణి, రమాదేవి, రజిని, స్రవంతి,ఎండి రాయబోస్,రవికుమార్, రవీందర్, చంద్రమౌళి, లక్పతి, కనక స్వామి, విద్యార్థినిలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం

సిపిఎం.జిల్లాకార్యదర్శి కామ్రేడ్ సీహెచ్ రంగయ్య



**నర్సంపేట:ప్రజాజ్యోతి** లక్నెపెల్లి, రామవరం గ్రామ శాఖా మహాసభలు గ్రామ కార్యదర్శి కామ్రేడ్ కత్తి పెద్ద కట్టయ్య అధ్యక్షతన లక్నేపెల్లి గ్రామంలో జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రంగయ్య మాట్లాడుతు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు పోరాటాలే మార్గం అని అన్నారు. కేంద్రం లోని మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య కులాలు మతాల మధ్య చీలిక తీసుకువచ్చి విద్వేషాలు రెచ్చగొట్టి పాలన సాగిస్తున్నదని, దేశంలో ప్రజల ప్రజాస్వామిక హక్కులు కలరాశి, నియంతృత్వ పాలన తీసుక రావడానికి బిజెపి నాయకత్వం లోని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని,ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను సాగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలను అమలు చేయడం లో మినవేశాలు లెక్కిస్తున్నదని , ప్రధానంగా రైతు రుణమాఫీ అమలు చేయడం లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని హామీల అమలుకు ప్రజా ఉద్యమాలు నిర్మించాలని పిలుపు ఇచ్చారు. ఈ మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ ఈసంపెల్లి బాబు, కామ్రేడ్ భూక్యా సమ్మయ్య, కామ్రేడ్ కోరబోయినా కుమారస్వామి , గ్రామ శాఖ కార్యదర్శులు కతెబ్, రాజులపాతి సూరయ్య, మండల కమిటీ సభ్యులు కమతం వెంకటేశ్వర్లు,రెండు గ్రామాలకు చెందిన పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**రాయపర్తి మండలం అక్టోబర్ 1 ప్రజా జ్యోతి.** రాయపర్తి మండలం అరేగూడెం గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయ కులు, మాజీ వార్డ్ నెంబర్ వరికేలా కర్ణాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ



**పర్వతగిరి, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి):** బతుకమ్మ పండుగ పురస్కరించుకొని ముందస్తు సంబరాలను వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండల కేంద్రంలోని విస్డం పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణలో ఘనంగా జరుపుకునే పండుగలలో బతుకమ్మ పండుగకు మొదటి స్థానం ఉంటుందని, తెలంగాణ ప్రజల సంస్కృతి, పండుగలను విద్యార్థులకు తెలియజేయడం కొరకు పాఠశా లలో ప్రతి సంవత్సరం వేడుకలు నిర్వహిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుమాండ్ల దేవేందర్ అన్నారు.

విద్యార్థులు వారి ఉపాధ్యాయురాలతో కలిసి ఆటపాటలతో ఘనంగా పండుగ వాతావరణం జరుపుకున్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

## సంఘమిత్ర కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, అక్టోబర్ 1.** అనుబంధాలను కలుపుతూ సాంప్రదాయాలను నేర్పించే పండుగ బతుకమ్మ అని సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపల్ ఎలుగూరి హరికృష్ణ అన్నారు. మంగళవారం భూపాల పల్లి సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో కరెస్పాండెంట్ గుర్రపు రవీందర్ ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపల్ హరికృష్ణ అధ్యక్షతన ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరికృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలు రంగు రంగుల పూలతో బతకమ్మను పేర్చి అంగరంగ వైభవంగా తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగను జరుపుకుంటారని తెలిపారు. అనుబంధాలను కలుపుతూ సాంప్రదాయాలను పెంపొందించే పండుగ బతుకమ్మని, విద్యార్థులు మన సంస్కృత సాంప్రదాయాలను గౌరవిస్తూ ప్రతి ఒక్కరు బతుకమ్మను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ మొగిలి, నరేందర్, రాజేష్, ఆనంద్, నరేష్, ప్రవీణ్, రాజశేఖర్, రాజు, రవీందర్,భూపాల్ రెడ్డి మమత, అనూష, స్వర్ణలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆటోను ప్రారంభించిన 6.వ వార్డ్ కౌన్సిలర్ ఎడ్ల మౌనిక



**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, అక్టోబర్ 1.** మంగళవారం రోజున కృష్ణ కాలనీ 6 వార్డ్ లో స్థానిక కౌన్సిలర్ ఎడ్ల మౌనిక - కరాటే శ్రీను తడి చెత్త, పొడి చెత్తను తరలించడానికి స్వచ్ఛ ఆటోను ప్రారంభించారు. ఈ రోజు నుండి వార్డులో రోజు తప్పి రోజు ఇంటింటికి తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కి తరలిస్తామని కౌన్సిలర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ , మెప్మా పి. డి రాజేశ్వరి,సానిటషన్ ఇన్స్పెక్టర్ నవీన్, కాలనీ పెద్దలు సమ్మిరెడ్డి , రవి మరియు కాలనీ వాసులు మహిళలు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా కలెక్టర్ ను కలిసిన బిసి సమాజ్ నేతలు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ దివాకరను బిసి సమాజ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆశాడపు దేవేందర్ ప్రజాపతి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా కుమ్మర సంఘంకు కమ్యూనిటీ హాల్,కుమ్మర వృత్తి దారులకు ఆర్థికసాయం అందించాలని జిల్లా కలెక్టర్ ను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బిసి సమాజ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆశాడపు దేవేందర్ ప్రజాపతి, నాయకులు కొత్తపల్లి బాబు రావు,ఓదెల శరత్,పైడిపాల కుమార్,పైడిపాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి.



**రాయపర్తి మండలం అక్టోబర్ 1 ప్రజా జ్యోతి.** తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తమ్ రెడ్డి , ఇటీవల కాలంలో మరణించగా విషయం తెలుసుకొని మంగళ వారం వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి , మరియు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి .

## మాజీ ఎంపీటీసీ బండి రాజబాబును ఆసుపత్రిలో పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**రాయపర్తి మండలం అక్టోబర్ 1 ప్రజా జ్యోతి.** రాయపర్తి మండలం పెరికేడ్ గ్రామ మాజీ ఎంపీటీసీ బండి రాజబాబు అనారోగ్యం తో యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని మంగళవారం హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు.



## సమాజసేవను గుర్తించిన ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ

### యూనివర్సిటీ నుండి హానరి డాక్టరేట్ అందుకున్న చింతపల్లి శ్రీనివాస్ గౌడ్

దేవరకొండ, అక్టోబర్ 01(ప్రజా జ్యోతి ): ఎన్నో సంవత్సరాలుగా సమాజ సేవ చేస్తున్న చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ను ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ సేవను గుర్తించి డాక్టరేట్




ప్రధానం చేసింది. దేవరకొండ మండలం,కొమ్మపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కు ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ నుండి హానరి డాక్టరేట్ అందుకున్నారు. హైదరాబాదులో జరిగినటువంటి తెలంగాణ సారస్వత పరిషత్తు లో ఏర్పాటు చేసినటువంటి సెమినార్లో ఈ అవార్డును స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఆఫ్ ఇండియా మరియు ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు సంయుక్తంగా ఏర్పాటు చేసిన సెమినార్లో అవార్డును యూనివర్సిటీ వారు అందించారు. గత 20 సంవత్సరాల సమాజ సేవను గుర్తించి ఈ అవార్డును అందించినట్లు తెలిపారు. ఇదే ఉత్సాహంతో ముందుకు పోయి మరింత సేవలందిస్తారని తెలిపారు. అవార్డును అందించినటువంటి యూనివర్సిటీ ఛాన్సర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## పలు పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలు

### తీరొక్క పూలను పేర్చి పూజలుచేసిన విద్యార్థినిలు

చింతపల్లి అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి): తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా చింతపల్లి మండలంలోని



పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. చింతపల్లి మండలం కుర్మేడు ఎక్స్ రోడ్ సమీపంలో ఉన్న సెంటిమేరి పాఠశాలలో విద్యార్థినిలతో పాటు ఉపాధ్యాయునీలు కలిసి బతుకమ్మ సంబరాలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.ముందుగా వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పూజలు చేశారు. బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు.అనంతరం సమీపంలో ఉన్న కొలనులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎండి జహంగీర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిభ బ్లూమ్స్ ఇన్నోవేటివ్ హైస్కూల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

కోదాడ టౌన్ అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలోని నయా నగర్ లో గల ప్రతిభ బ్లూమ్స్ ఎన్నోవేటివ్ హైస్కూల్లో ఈరోజు బతుకమ్మ వేడుకలను స్కూల్ డైరెక్టర్ ఎండి షేర్ అలీ



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .స్కూల్ ప్రాంగణంలో రంగు రంగుల పూలతో బతుకమ్మలను ఏర్పాటు చేయించి స్కూల్ ఉపాధ్యాయురాలు విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో మా ఊరు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వప్న , జ్యోతి ,మహేశ్వరి ,లక్ష్మి, వినీల, ఉమారాణి ,చైతన్య, విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన గిరిజన విద్యార్థి

- అపన్న హస్తం కోసం ఎదురు చూపు
- దాతలు ఆర్థికంగా సహకరించాలని కోరిన విద్యార్థి కుటుంబ సభ్యులు

తిరుమలగిరి (సాగర్), అక్టోబర్ 01, (ప్రజాజ్యోతి): తిరుమలగిరి సాగర్ మండలంలోని ఎల్లాపురం తండ గ్రామానికి చెందిన కేతావత్ రమేష్ ఎంబీబీఎస్ లో సీటు సాధించారు. నిరుపేద కుటుంబానికి చెందిన గిరిజనుడైన కేతావత్ బిలియా నాయక్, బోడి దంపతులకు ముగ్గురు సంతానం. పెద్ద కుమారుడైన కేతావత్ రమేష్ కాగా కేతావత్ స్వీటీ బిఎస్సి నర్సింగ్, కేతావత్ పవన్ ఇంటర్మీడియట్ చదువుతున్నారు. తమ పిల్లలకు చదువు పట్ల ఉన్న ఆసక్తితో బిలియా నాయక్ కష్టపడుతూ ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో ఎంతో శ్రమించి ఉన్నత విద్యను చదివిస్తున్నాడు. తెలంగాణ ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన నీట్ ఫలితాలలో రమేష్ 4 వేల ర్యాంకు సాధించాడు. రమేష్ విద్యాభ్యాసం 1 నుండి 7వ తరగతి వరకు తిరుమలగిరి అక్షర పాఠశాలలో 8 నుండి 10వ తరగతి వరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడలో 10/10 జీపీఏ సాధించాడు. ఇంటర్మీడియట్ మిర్యాలగూడ అవంతిపురం గురుకుల కళాశాలలో బైపిసి గ్రూపులో చేరి 895 మార్కులు సాధించాడు. తర్వాత హైదరాబాద్లోని రాజేంద్రనగర్ గురుకుల కళాశాలలో లాంగ్ టర్మ్ నీట్ కోచింగ్ తీసుకొని పరీక్షలు రాసి 720కి 470 మార్కులు సాధించి ప్రభుత్వం వెల్లడించిన నీట్ పరీక్ష ఫలితాలలో వరంగల్ జిల్లా నర్సంపేట మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు పొందాడు. హాస్టల్ ఫీజు, ఇతర అవసరాలకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో తన కల నెరవేరుతుందో లేదో అని రమేష్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఎవరైనా దాతలు ఆర్థిక సాయం చేయాలని ఎదురుచూస్తున్నాడు. దాతలు 9154608473 నెంబర్ కు ఫోన్ పే ద్వారా సాయం అందించాలని కుటుంబ సభ్యులు కోరారు. రమేష్ ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు బంధువులు గ్రామ ప్రజలు అభినందన తెలిపారు.



# జీనియస్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

భువనగిరి,అక్టోబర్ 1(ప్రజాజ్యోతి) తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైనా బతుకమ్మ పండుగ సంబరాలను,పట్టణం లోని స్జీనియస్



పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు రంగు,రంగుల పూలతో బతుకమ్మలు పేర్చి గౌరమ్మను తయారుచేసి బతుకమ్మ పాటలతో,విద్యార్థులు నృత్యాలు చేస్తు సందడి చేసారు.అలాగే దుర్గామాత అవతారాలైన నవదుర్గా అవతారలతో,స్టేజీపై నృత్య ప్రదర్శనలతో అలరించారు. అనంతరం జమ్మి పూజ తో పాటు కార్యక్రమంతో పాటు, రావణవధ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జాగృతి విద్యాసంస్థల చైర్మన్ డా, బి.సూర్య నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ విజయ దశిమితో తల్లిదండ్రునులు విద్యార్థినీ,విద్యార్థులు



సుఖసంతోషాలతోవారు అనుకున్న లక్ష్యాలు నేరవేరాలని కోరుకుంటూ తల్లిదండ్రులకు,విద్యార్థులకు, పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలందరికి దసరా శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పడాల.శ్రీనివాస్ మరియు పాఠశాల ప్రిన్సిపల్. బి.స్వర్ణలత,ఏ ఓ రవి, అకాడమిక్ ఇంచార్జ్.జయేష్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రతి బడి లోనూ బతుకమ్మ పండగ ఆటపాట

### తీరొక్క పూలను పేర్చి పూజలు చేసి ఆటలు ఆడిన విద్యార్థినిలు

ఆత్మకూర్ అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి) తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఆత్మకూర్ మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఆత్మకూర్ మండల కేంద్రంలో బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థినిలతో పాటు ఉపాధ్యాయునీలు కలిసి బతుకమ్మ సంబరాలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.ముందుగా వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పూజలు చేశారు. బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు.అనంతరం సమీపంలో ఉన్న కొలనులో నిమజ్జనం చేశారు. వేడుకల్లో బాగా చిన్నారులు దుర్గ మాత దేవి తొమ్మిది అవతారాలను చిన్నారులు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రతికంఠం పావని కోటేశ్వరి ఉపాధ్యాయునిలు రజిత వైష్ణవి విజయ నాగరాణి లావణ్య అశ్విని నాగలక్ష్మి భవాని మౌనిక గౌతమి సింధుజ తదితర విద్యార్థులు పాల్గొన్నారు





## గుండాల మండలంలో బతుకమ్మ వేడుకలు

గుండాల అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి): మండలంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు పాఠశాలకు సెలవులు ప్రకటించడంతో ఈరోజు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫాదర్ ఫాన్సీ మెమోరియల్ స్కూల్ లో



బతుకమ్మ ఉత్సవాలు చిన్నారులచే పాఠశాల యాజమాన్యం స్థానిక వాసవి గార్డెన్లో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఇందులో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తీసుకువచ్చిన బతుకమ్మలో మొదటి బహుమతి కొడపర్తి భాను, రెండవ బహుమతి శోభ, బ్రాహ్మణపెల్లి మూడ బహుమతి బంగారోజు రాణికి బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ ఉపాధ్యాయ బృందం ప్రిన్సిపాల్ మాధవి వినోద్ కుమార్ కరస్పాండెంట్ వీరస్వామి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అక్రమ డిప్యుటేషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయునిపై గ్రామస్థుల ఆగ్రహం

- పాఠశాల గేటుకు తాళం వేసిన గ్రామస్తులు
- గ్రామస్తులు ఎంఈఓ కు ఫోన్ చేయగా ఉపాధ్యాయుడు తిరిగి పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ

తిరుమలగిరి (సాగర్), అక్టోబర్ 01, (ప్రజా జ్యోతి): పాఠశాల గేటుకు తాళం వేసిన ఘటన మంగళవారం తిరుమలగిరి సాగర్ మండలంలోని



శిల్గాపూరం గ్రామ ప్రాథమిక పాఠశాలలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం శిల్గాపురం ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కె. సీతారాంరావు అనే ఉపాధ్యాయుడు అక్రమంగా మరో పాఠశాలకు డిప్యూటేషన్ పై వెళ్లడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ పాఠశాలలో ఉన్నతమైన విద్యాబోధన చేస్తున్నారని, విద్యార్థులకు తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా విద్యార్థులను ఈ పాఠశాల పంపిస్తున్నారు. ప్రస్తుతం పాఠశాలలో 93 మంది విద్యార్థులు చదువుతున్నారు. ముగ్గురు ఉపాధ్యాయ పోస్టులు ఉన్నాయి . ఇటీవల బదిలీలలో నూతనంగా పాఠశాలకు వచ్చిన కె.సీతారాం రావు అనే ఉపాధ్యాయుడు ఈ పాఠశాల నుండి జీతం పొందుతూ టౌన్‌కు దగ్గరలోని పాఠశాలలో అక్రమంగా డిప్యుటేషన్‌పై వెళ్లారని, 90 మందికి పైగా విద్యార్థులకు ఇద్దరు రెగ్యులర్ ఉపాధ్యాయులు మాత్రమే పనిచేయడం పట్ల గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు. ఈ పాఠశాలలో పనిచేయాల్సిన ఉపాధ్యాయుడు, ఈ పాఠశాలకు తిరిగి వచ్చేవరకు పోరాటం ఆపమని, విద్యార్థుల తల్లిదండ్రులు గేటుకు తాళం వేసి మండల విద్యాధికారి గారికి ఫోన్ చేశారు. దీనిపై ఎంఈఓ స్పందించి అతి త్వరలోనే అట్టి ఉపాధ్యాయుడిని తిరిగి పాఠశాలకు రప్పిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు పాఠశాల గేటు తాళం తీయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ, అక్రమ డిప్యుటేషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయున్ని తిరిగి రప్పించడమో లేదా మరో రెగ్యులర్ పోస్ట్ మంజూరు చేసి, ఒక ఉపాధ్యాయుడిని పాఠశాలలో ఏర్పాటు చేయడమో చేయాలని గ్రామస్తులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వల్లందాస్ వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి శీనయ్య, ఉపేందర్, పిట్టల శంకర్, కోటేషం, బుచ్చిబాబు, వల్కి భిక్షం, ముత్తయ్య, ప్రభావతి, కల్పన, వసంత, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

## పంట కాలువలోకి దూసుకెళ్లిన స్కూల్ బస్సు..

### పదిమంది విద్యార్థులకు గాయాలు

### ఎమ్మెల్యే బిఎల్ఆర్ పరామర్శ, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం


మిర్యాలగూడ,అక్టోబర్ 01,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మండలం అవంతిపురంలో ప్రైవేట్ స్కూల్ బస్ అదుపుతప్పి పంట కాలువ లోకి దూసుకుపోవటంతో పది





మంది విద్యార్థులు గాయాలపాలైన సంఘటన మంగళవారం జరిగింది. స్థానికులు బాధితుల కథనం మేరకు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి లోని వివిఆర్ సిటీ సెంట్రల్ స్కూల్ కు చెందిన సుమారు 30 మంది విద్యార్థులు అవంతిపురంలోని దేవాలయాలను దర్శించుకుని తిరిగి వెళుతుండగా స్కూల్ బస్ ప్రమాదవశాత్తు పంట కాలువలోకి తీసుకుపోవటంతో విద్యార్థులు ఒకరిపై ఒకరు పడి గాయాల పాలయ్యారు. విద్యార్థులను హుటాహుటిన ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. ప్రమాదం జరిగిన స్థలంలో మేజర్ కాలువ ఉండి ఉంటే ప్రమాదం తీవ్రస్థాయిలో ఉండేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ పరామర్శ:- ప్రమాద విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) వెంటనే ఏరియా ఆసుపత్రికి చేరుకున్నారు. గాయపడిన విద్యార్థులను పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం





అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. దగ్గరుండి ఎక్సరే తీయించి, అవసరమైతే గాయం మేజర్ అయితే ప్రైవేట్ ఆస్పత్రికి తరలించైన మెరుగైన వైద్య చికిత్స అందించాలని కోరారు. బాధిత విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి తాను అండగా ఉంటానని, ఆందోళన చెందవద్దని భరోసా కల్పించారు. ప్రమాదం జరిగి రెండు గంటలైనా స్కూల్ యాజమాన్యం ఏరియా ఆసుపత్రికి చేరుకోకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యాజమాన్యంతో ఫోన్లో మాట్లాడుతూ ఫిట్నెస్ లేని వాహనాలను ఎలా నడుపుతున్నారని, ప్రమాదం జరిగిన స్పందించిన తీరు బాగోలేదంటూ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, ధనావత్ సిద్దు నాయక్, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ ఉన్నారు.

## ప్రతి బడిలోనూ బతుకమ్మ పండగ ఆటపాట

గుండాల అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి) : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. సీతారాంపురంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినిలతో పాటు ఉపాధ్యాయునీలు కలిసి బతుకమ్మ సంబరాలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.ముందుగా వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పూజలు చేశారు. బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు.అనంతరం సమీపంలో ఉన్న కొలనులో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నబిమోజు పద్మజ, ఉపాధ్యాయునిలు హేమలత సుధారాణి లావణ్య శోభా రాణి కాషిమ్ ఉపాధ్యాయులు ఐతరాజు గిరివర్ధిన్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.





## పెద్ద మల్లారెడ్డి ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**బిక్కనూర్ అక్టోబర్ 1 ( ప్రజా జ్యోతి)** బిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు జరిగాయి. వంగూరు భవిష్య,చిన్నారులు వేషధారణతో బతుకమ్మను పూజలు చేసి అనంతరం బతుకమ్మను మంచినీటి తొట్టిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రేమ్ గిరి, ఉపాధ్యాయుడు గోపికృష్ణ, శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు విజయ లక్ష్మి, వివి, అనూష, రాజేందర్, విద్యార్థి విద్యార్థులు బతుకమ్మ ఆట పాటలతో తిలకించారు, విద్యార్థినిలు వంగూరు భవిష్య, రిత్విక, ఆరాధ్య, రితిక, భవాని, భవ్య శ్రీ, భవిష్య, భవాని, వాణి, ఇందు, శ్రీ సాగరిక, ప్రేక్ష, సహస్ర, మనీ, లారణ్య, హరిక, ప్రవళిక, బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.

## డీఎస్సీలో ర్యాంకులు సాధించిన దంపతులు




**బిక్కనూర్ అక్టోబర్ 1 ( ప్రజా జ్యోతి)** బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన ఇటీవల డీఎస్సీ ఫలితాలలో దంపతులు,బి ,శ్యామ్ రాజ్, గ్రేట్ టీచర్ గా కామారెడ్డి జిల్లాలో4వ ర్యాంక్ సాధించారు. ఆయన భార్య ఎం, అరుణ సెకండరీ గ్రేడ్ టీచర్ గా మెదక్ జిల్లాలో 5వర్యాంక్ సాధించారు. దీంతో వారు చదువుపై శ్రద్ధ పెట్టారు, ప్రభుత్వ ఉద్యోగం కొరకు చాలా కష్టాలు పడుతూ చదువును ముందు సాగించారు. డీఎస్సీ ఫలితాలలో దంపతులకు గ్రేట్ టీచర్ గా వచ్చినందుకుగ్రామస్తులు అభినందించారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు వైద్య పరీక్షలు

**భిక్కనూర్ అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)** బిక్కనూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మండల వైద్యాధికారి దివ్య ఆధ్వర్యంలో 14 గ్రామపంచాయతీల సిబ్బందికి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వైద్య శిబిరం నిర్వహించి తమ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రజిత, ఇన్చార్జ్ ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణారెడ్డి, ఏఎన్ఎంలు,వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ అధ్యక్షురాలుగా

**రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా సూర స్రవంతి**



**రామారెడ్డి అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)** సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుగా సూర స్రవంతి ని నియమిస్తూ సంస్థ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ నియామక పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు సంతోషంగా ఉందని సమాజం మహిళ శక్తిని మేల్కొలుపుతూ జరుగుతున్న అవినీతిని అంతమొందించడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. సముచిత స్థానం రావడానికి సహకరించిన జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు,జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ లకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, వరంగల్ జిల్లా కన్వీనర్ విజయలత, మహేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నమిండ్ల హరీష్, అక్కెల్లి పవన్ కళ్యాణ్, అక్కెల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాలభైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**రామారెడ్డి అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసనపల్లి రామారెడ్డి లో వెలిసిన శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా ఉమ్మడి సదాశివ నగర్ మండల్ మాజీ జడ్పిటిసి పడి గల రాజేశ్వరరావు,కాలభైరవస్వామి టెంపుల్ మాజీ చైర్మన్ గంజి సతీష్ గుప్తా,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగేలా శ్రీనివాస్,బి ఆర్ఎస్ రామారెడ్డి మండల యూత్ అధ్యక్షులు గడ్డం రవీందర్ రెడ్డి,కామారెడ్డి యూత్ ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి, గొల్లపల్లి బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రెడ్డి మల్లేష్,పాల్గొని ప్రత్యేక పూజలను చేయడం జరిగింది.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డుల ప్రయోగాత్మక సర్వేను పక్కాగా జరిపించాలి

*** కలెక్టర్లతో మంత్రి పొంగులేటి, సీ.ఎస్ శాంతికుమారి వీ.సీ ద్వారా సమీక్ష**



**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో :** రాష్ట్రంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం ప్రయోగాత్మకంగా ఈ నెల 3 వ తేదీ నుండి పైలెట్ ప్రోగ్రామ్ కింద చేపట్టనున్న ప్రయోగాత్మక సర్వేను పక్కాగా జరిపించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే, నగరాలు, పట్టణ ప్రాంతాల విస్తరణకై ప్రతిపాదనలు, భూముల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తుల సత్వర పరిష్కారం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు కోసం అర్హులైన లబ్ధిదారుల ఎంపిక, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొంగులేటి, సీ.ఎస్ శాంతికుమారి సమీక్ష జరిపారు. డిజిటల్ కార్డుల జారీకై ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రెండు గ్రామాలలో ప్రయోగాత్మక సర్వే నిర్వహించాలన్నారు. అర్బన్ నియోజకవర్గాలైతే రెండు వార్డులు/డివిజన్లను ఎంపిక చేయాలని సూచించారు. ఇంటింటి పరిశీలన చేపట్టి, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించాలని, ఈ నెల 8 వ తేదీ నాటికి సర్వేను పూర్తి చేయాలని అన్నారు. 9 న స్క్రూటినీ జరిపి, 10 వ తేదీన సర్వేకు సంబంధించిన అన్ని అంశాలతో సమగ్ర నివేదిక పంపించాలని కలెక్టర్లకు మార్గనిర్దేశం చేశారు. ఏ ఒక్క కుటుంబం సైతం తప్పిపోకుండా సర్వేను పకడ్బందీగా జరిపించాలని, ఆర్డీఓ/జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించి క్షేత్రస్థాయిలో సర్వే తీరును నిశితంగా పరిశీలన చేయాలన్నారు. కాగా, సర్వే సందర్భంగా ఫ్యామిలీ ఫోటోను సేకరించడం తప్పనిసరి కాదని, ఫోటో కోసం ఎవరిని కూడా ఒత్తిడి చేయరాదని స్పష్టం చేశారు. ప్రతి రోజు ఒక్కో బృందం 30 నుండి 40 కుటుంబాలకు సంబంధించిన సర్వేను పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకుని, గడువు లోపు పైలెట్ సర్వేను పూర్తి చేయించాలని అన్నారు. ఆయా ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందేందుకు సామాన్య ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పేద, ధనిక అనే తేడా లేకుండా అందరికీ డిజిటల్ కార్డులను జారీ చేయనున్నందున ఇంటింటి పరిశీలనను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పైలెట్ సర్వే పూర్తయిన మీదట రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పైలెట్ సర్వే ప్రక్రియను తీరును పరిశీలించేందుకు ఒక్కో ఉమ్మడి జిల్లాకు ఒక స్పెషల్ ఆఫీసర్ చొప్పున రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లాలలో పర్యటిస్తారని అన్నారు. కాగా, భూముల క్రమబద్దీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి పొంగులేటి కలెక్టర్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని, నిబంధనలకు లోబడి ఉన్న దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావు లేకుండా చూడాలన్నారు. ఆయా ప్రాంతాలలో ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన రెండు పడక గదుల ఇళ్లను దసరా కానుకగా అర్హులైన వారికి కేటాయించేందుకు గాను లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన విధివిధానాలను ఒకటిరెండు రోజుల్లోనే పంపిస్తామని, ఆ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం సేకరణ కోసం విరివిగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సన్నరకం, దొడ్డు రకం ధాన్యాలకు వేర్వేరుగా కేంద్రాలను నెలకొల్పాలని, ఈ నెల 15 వ తేదీ నాటికి ప్రతి మండలంలో కనీసం ఒక కొనుగోలు కేంద్రాన్ని తప్పనిసరి ప్రారంభించాలని, ధాన్యం దిగుబడులను అనుసరిస్తూ అన్ని ప్రాంతాలలో రైతులకు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ వర్తింపజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి కేంద్రంలోనూ అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి సమస్యలు, ఇబ్బందులకు తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలలో స్వచ్ఛత హి సేవా అవగాహన

*** ముందస్తు గాంధీ జయంతి వేడుకలు**
*** సత్యం, శాంతి, ప్రేమలకు చిహ్నంగా నిలిచిన గాంధీజీని ప్రతి ఒక్కరూ స్మరించుకోవలి**
*** పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవాలి**
*** "స్వచ్ఛత హి సేవా" అవగాహన కార్యక్రమంలో జిల్లా యువజన అధికారిణి శైలి బెల్లాల్, సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్**



**ప్రజా జ్యోతి,నిజామాబాద్ బ్యూరో :** నిజామాబాద్ పాలిటెక్నిక్ కళాశాలలో సీబీసీ, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం పాలిటెక్నిక్ కళాశాలలో "స్వచ్ఛత హి సేవా" అవగాహన కార్యక్రమం శ్రమదానంతో పాటు ముందస్తు గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి జిల్లా యువజన అధికారి శైలి బెల్లాల్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ నరేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి శైలి బెల్లాల్, సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ సంయుక్తంగా మాట్లాడుతూ....సత్యం, శాంతి, ప్రేమలకు చిహ్నంగా నిలిచిన గాంధీజీని ప్రతి ఒక్కరూ స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు. మహాత్ముల జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యతగా పేర్కొన్నారు. స్వభావ్ స్వచ్ఛత - స్సంస్కార్ స్వచ్ఛత నినాదంతో ఈ ఏడాది స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవడం, మహాత్మా గాంధీ వారసత్వాన్ని గౌరవించడం, స్వచ్ఛతను ఓ జీవన విధానంగా మార్చుకోవలన్నారు. స్వచ్ఛతా కార్యక్రమాల్లో యువతి, యువకులు చురుగ్గా పాల్గొని ప్రతి ఒక్కరికి స్వచ్ఛత పట్ల అవగాహన కల్పించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు తడి చెత్త పొడి చెత్తను ఇలా వేరు చేయాలని అంశంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.అలాగే పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో స్వచ్ఛత హి సేవా" కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేశారు.ఈ కార్యక్రమంలో సిబిసి ఎఫ్ పీఏ రషీద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, ఎన్ సిసి అధికారులు, ఎన్ఎస్ఎస్ వాలింటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో వ్యవస్థలకు మేలు



***సమన్వయంతో ఫలితాలు**
***అందరి శ్రమ ఫలితమే ..**
***లోక్ అదాలత్ సక్సెస్ మీట్ లో జిల్లాజడ్జి, పోలీస్ కమిషనర్**

**ప్రజా జ్యోతి , నిజామాబాద్ బ్యూరో :** రాజ్యాంగ వ్యవస్థల మధ్య సమన్వయంతో అనుకున్న ఫలితాలు సాధించ వచ్చని నిజానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల అన్నారు. సెప్టెంబర్ 28 న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ విజయవంతం అయిన నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ని సమావేశపు హాల్ లో నిర్వహించిన లోక్ అదాలత్ సక్సెస్ మీట్ లో ఆమె ప్రధానోపన్యాసం చేశారు. వినాయక చవితి పండుగ నవరాత్రులలో బందోబస్తు విధులలో తీరిక లేకుండా ఉన్న ఆ తరువాత లోక్ అదాలత్ ను విజయవంతం చేయడానికి పోలీస్ శాఖ చాలా శ్రమించిందని ఆమె ప్రశంసించారు.పన్నెండు వేల రాజీపడదగిన క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవడం గొప్ప విషయమని కొనియాడారు. పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది నిరంతరం శ్రమిస్తు ,సమన్వయ పర్చుకుని తక్కువ సమయంలో ఎక్కువ క్రిమినల్ కేసుల పరిష్కారం లో భాగస్వాములు కావడం అభినందనీయమని పేర్కొన్నారు. కక్షిదారులను కేసుల రాజీ విషయంలో సమన్వయ పర్చుకుని కోర్టుల మెట్ల వరకు వారిని తీసుకుని రావడం లోక్ అదాలత్ చైతన్య దీప్తికి నిదర్శనమని జిల్లాజడ్జి తెలిపారు. జ్యూడిషియరి,పోలీస్ శాఖ మధ్య సమన్వయం భవిష్యత్ లోక్ అదాలత్ లకు ప్రేరణగా నిలవాలని ఆమె ఆశించారు.పోలీస్ కమిషనర్ కలమేశ్వర్ మాట్లాడుతూ ఒక ప్రణాళిక ప్రకారమే పోలీస్ శాఖ సమన్వయం చేసుకుని లోక్ అదాలత్ విజయంలో తన పాత్రను పోషించిందని తెలిపారు. సమాజం పట్ల బాధ్యత, నేర రహిత వ్యవస్థ పట్ల లక్ష్యం లోక్ అదాలత్ కు మార్గం చూపించిందని అన్నారు. రాజీపడదగిన క్రిమినల్ కేసులను ఫిర్యాదుదారులు,బాధితులు కలిసి పరిష్కరించుకునే విధానంలో పోలీసులకు స్వేచ్ఛను ఇచ్చామని తెలుపుతూ ఆ దిశగా పోలీసులు విజయవంతం అయ్యారని అన్నారు. సైబర్ నేరాలలో క్రియాశీలకంగా వ్యవహరించి బాధితులకు అండగా నిలిచినట్లు ఆయన తెలిపారు. లోక అదాలత్ పయనంలో జ్యూడిషియరీ, పోలీస్ శాఖ మధ్య సమన్వయం కొనసాగాలని అంతిమంగా సమాజంలో వ్యక్తుల మధ్య వ్యక్తిగత కక్షలు ఉండకుండా సోదరభావంతో కలిసి మెలిసి జీవించాలనే లక్ష్యం తో పోలీసు శాఖ విధులు నిర్వహిస్తుందని పోలీస్ కమిషనర్ కలమేశ్వర్ ఆకాక్షించారు. సక్సెస్ మీట్ సమావేశ అనంతరం పోలీసు అధికారు లకు, పోలీస్ కానిస్టేబుల్ కు జిల్లాజడ్జి,పోలీస్ కమిషనర్ ప్రశంస పత్రాలు అందజేశారు. సమావేశంలో అదనపు డిప్యూటీ పోలీస్ కమిషనర్(అడ్మినిస్ట్రేషన్) కోటేశ్వరరావు, అదనపు డిప్యూటీ పోలీస్ కమిషనర్(ఎ ఆర్) శంకర్ నాయక్, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్లు రాజా వెంకట రెడ్డి, వెంటేశ్వర్ రావు,శ్రీనివాస్, ట్రాఫిక్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ నారాయణ, ఎస్ బి అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ శ్రీనివాసరావు ,డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లక్ష్మి నర్సయ్య, అసిస్టెంట్ పోలీస్ ప్రాసిక్యూటర్స్ మహమ్మద్ రహీమొద్దీ న్ ,రాజేష్ గౌడ్, రాణి జిల్లా కోర్టు లైజన్ అధికారి శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేవిమాత మండపాలకు పట్టుచీరాల పంపిణీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే




**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో :** ధన్ పాల్ లక్ష్మీబాయ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్వాడి గల్లీ డి ఎస్ ఎ న్ కార్యాలయంలో నిర్వహించిన పట్టుచీరాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే, ధన్ పాల్ లక్ష్మీ బాయ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవి నవరాత్రుల సందర్భంగా ఇందూర్ నగరంలోని దాదాపు 250 మండపాలకు పట్టుచీరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు గత 11 ఏళ్ల నుండి తన ట్రస్ట్ ద్వారా ఈ సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు,హిందూ ధర్మంలో శరన్నవరాత్రి పండుగకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉందన్నారు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారని,ఈ పండుగ దుర్గాదేవికి అంకితం చేయబడిందని హిందూ బంధువులు అంత ఐక్యతతో,భక్తి శ్రద్ధలతో నిర్వహించే దేవి నవరాత్రులకు తమ వంతు సహకారం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.హిందూ ధర్మరక్షణకు, హిందూ సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించే ప్రతి కార్యానికి తన ట్రస్ట్ ద్వారా సేవాలందించడానికి ముందుంటమన్నారు,అమ్మ ఆశీర్వాదం ఉంటే అన్ని ఉన్నట్లే అని రాష్ట్ర ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని రైతన్నలు సకాలంలో వర్షాలు కురిసి అధిక పంటలు పండించి సుభిక్షంగా ఉండాలన్నారు.. ఈ కార్యక్రమంలో ధన్ పాల్ లక్ష్మీబాయి విట్టల్ గుప్త ట్రస్ట్ సభ్యులు, బిజెపి నాయకులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న బతుకమ్మ సంబరాలు



**రాజంపేట అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో శ్రీ శారద శిశు మందిర్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఆకట్టుకున్నాయి, పాఠశాలల్లోనే పనిచేస్తున్న మహిళ ఆధ్యపకురాలతో పాటు విద్యార్థులను పలు రకాల పువ్వులతో బతుకమ్మలను తయారు చేశారు. వాటిని పాఠశాల మైదానంలో ఉంచి బతుకమ్మ ఆటపాటలతో ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు. ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మలు తయారు చేసుకొని తీరొక్క నైవేద్యాలు సమర్పించి ఉల్లాసంగా ఆట పాటలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయులు పండరినాథ్, ప్రభాకర్, సోని ప్రియ, నవ్య, సుబ్బుకత స్వప్న, నిఖిత, రేణుక, స్నేహిత, మానస, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ రాజకీయ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షుడికి సన్మానం



**రామారెడ్డి అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ రాజకీయ విభాగం ఎగ్జిక్యూటివ్ అధ్యక్షునీ గా రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన పడిగెల శ్రీనివాస్ ని,జిల్లాయువజన విభాగం ఉపాధ్యక్షునిగా ఎన్నికైన మాజీ ఉపసర్పంచ్ పోతునూరి ప్రసాద్ ని ఘనంగా సన్మానించడం జరిగినది. సన్మానించిన వారిలో గాంధారి మాజీ ఏఎంసీ చైర్మన్ సత్యం రావు,రామారెడ్డి మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ రవీందర్ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్ గౌడ్, రైతుబంధు మాజీ జిల్లా డైరెక్టర్ కాసర్ల రాజేందర్, సీనియర్ నాయకులు శ్యాంసుందర్, కన్నాపూర్ రాజారెడ్డి, పాల్గొనడం జరిగింది.

## సాటాపూర్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 01(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో సోమవారం రోజున ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగకు ఎంతో ప్రాధాన్యత విశిష్టత ఉన్నాయని అన్నారు. ప్రకృతిని పూజించే పండగ బతుకమ్మ అని తొమ్మిది రోజులు తొమ్మిది రకాల ప్రసాదాలతో పూజిస్తూ. తీరొక్క రంగుల పూలతో పూజిస్తారని అన్నారు.ప్రేమానురాగాలకు ప్రతీక అని ఆడపడుచులకు అతి పెద్ద పండగ బతుకమ్మ పండగ అని అభివర్ణించారు. మన సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు ఆటపాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి, శ్రీనివాస్ రెడ్డి, గంగారాం, పరశురామ్, పద్మలత, సంధ్యా శ్రీ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ నారాయణలో బతుకమ్మ సంబరాలు



**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో :** ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులతో సాంప్రదాయమైన దుస్తులతో విచ్చేసి ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మను తయారు చేశారు. దాని ప్రత్యేకతను పాఠశాల ప్రిన్సిపాల్ రజనికుమార్ విద్యార్థులకు వివరించారు. ఈ వేడుకలకు తెలంగాణ నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల్ రెడ్డి, నిజామాబాద్ జోన్ ఏజీఎం శివాజిలు ముఖ్య అతిథిలుగా విచ్చేసి బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు చక్కగా వివరించారని తెలిపారు. నారాయణ పాఠశాలలో చదువుతో పాటు సాంప్రదాయాలకు కూడా విలువలను ఇచ్చే విధంగా బోధింపబడుతున్నాయని తెలిపారు. ఈ ఉత్సవాలలో పాఠశాల జోన్ కోఆర్డినేటర్ నరేష్, కల్పన, అజిమా, డీన్ ఈశ్వర్, శైలజ, స్రవంతి, ఏవో నవీన్, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దమ్మక్కపల్లి పాఠశాలలో బతుకమ్మ సంబురాలు



ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక : పూలను బతుకమ్మగా పేర్చి కొలిచే సాంప్రదాయం కేవలం తెలంగాణ ప్రాంతంలో మాత్రమే కనిపిస్తుందని, మన సంస్కృతి సాంప్రదాయాలను నలుమూలల వ్యాప్తి చేసే బాధ్యత నేటి తరం విద్యార్థులపై ఉందని దమ్మక్క పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్ర రామచంద్రా రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దమ్మక్క పల్లి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు రంగు రంగుల పూలను తీసుకువచ్చి తీరొక్క బతుకమ్మను పేర్చి పాట పాడుతూ ఆటలాడి సంబరాలు జరుపుకున్నారు. బతుకమ్మ పండుగ సమయంలో చిన్న పిల్లలను చెరువుల వద్దకు తీసుకెళ్లినప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు బతుకమ్మ పండగ శుభాకాంక్షలు

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**



సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి : తెలంగాణ సంస్కృతి , సాంప్రదాయలకు ఆడపడుచులు ఔన్నత్యానికి ప్రతీకైనా బతుకమ్మ పండుగను జిల్లా ప్రజలందరు సంతోషంగా జరుపుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరిశ్ రావు అన్నారు. బతుకమ్మ పండుగా ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమా వాస్య నుండి తొమ్మిది రోజుల పాటు అడపచులు అందరూ కల్సి ఆడే గోప్ప పండగ బతుకమ్మ అని. దేశంలోనే పూలను పూజించి, ప్రకృతి ని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని అలాంటి సంస్కృతి మన తెలంగాణ లో ఉందన్నారు.. మహిళలను గౌరవిస్తూ వారి ఔన్నత్యాన్ని చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభు త్వం వచ్చాక బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహించిందని రాష్ట్ర పండుగగా గుర్తించిందన్నారు... కెసిఆర్ గారి నాయకత్వం లో ప్రతి ఏటా తెలంగాణ ప్రభుత్వ బతుకమ్మ కానుకగా ఆడపడుచులకు చీరల పంపిణి చేశామని గుర్తు చేశారు. ఈ పండుగను ప్రజలందరు వేడుకగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుకున్నారు.

## అత్యాచార నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**కురుమ సంఘం ఆధ్వర్యంలో చేర్యాలలో భారీ రాస్తారోకో**



చేర్యాల ప్రజాజ్యోతి : కురుమ సామాజిక వర్గానికి చెందిన మైనర్ బాలికను అత్యాచారం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని కురుమ యువ చైతన్య సమితి కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గొరిగె నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొమురవెల్లి మండలంలోని ఓ గ్రామంలో బాలికపై లైంగిక దాడి ఘటనకు నిరసనగా మంగళవారం చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద కురుమ సంఘం ఆధ్వర్యంలో గంటపాటు భారీ రాస్తారోకో నిర్వహించారు. ఆందోళనకారులను శాంతింపజేశారు. ఈ కార్యక్రమంలో కేవైసీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీస పార్వతి- సత్యనారాయణ, కురుమ సంఘం రాష్ట్ర నాయకులు అందె బీరయ్య, జయ మల్లేశం, నియోజకవర్గ అధ్యక్షులు ఓరుగంటి శంకర్, కేవైసీఎస్ జిల్లా అధ్యక్షుడు గొడ రాజ్ కుమార్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, కేవైసీఎస్ రాష్ట్ర నాయకుడు అందే అశోక్, ఒగ్గు మల్లేశం, ఒగ్గు రాజు, జంగిలి యాదగిరి, బైకని కమలాకర్, కామల్ల అనిల్ కుమార్, కురుమ సంఘం సీనియర్ జిల్లా నాయకుడు ఈరి భూమయ్య, బండారి సతీష్, దయ్యాల రాజు, మీస చిన్న సత్యనారాయణ, బండారి సిద్దయ్య, బండారి అంజయ్య, ఏగుర్ల మల్లేశం, ఏగుర్ల ఎల్లయ్య, శేట్టే కొమురయ్య, శిగుళ్ల బీరయ్య, బొప్పనపల్లి కర్ణకర్, మ్యాక యాదగిరి, కాలి దుర్గ ప్రసాద్, నంగి చంద్రం, సూర సంపత్, అందే బాబు, ఒగ్గు తిరుపతి, ముద్దల్ల యాదయ్య, ముద్దల్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.


## హరీష్ రావు మరోసారి ప్రజలను రెచ్చగొడుతున్నారు

**✻ కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్రధర్ గౌడ్**

సిద్ధిపేట ప్రజాజ్యోతి : సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఫార్మర్ ఫాస్ట్ ఫౌండేషన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాధగోని చక్రధర్ గౌడ్ మాట్లాడుతూ కొన్ని యూట్యూబ్ ఛానల్ లు హైడ్రా పై విష ప్రచారం చేస్తున్నాయన్నారు. హైడ్రా బాధితులను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు రెచ్చగొడుతున్నారన్నారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్,భూ నిర్వాసితులు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు హరీష్ రావు కు ఏడుపు రాలేదా? అని విమర్శించారు. మల్లన్న సాగర్ కొండపోచమ్మ భూ నిర్వాసితులకు 50% కూడా నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. అక్రమ కట్టడాల విషయంలో మాజీ సీఎం కేసీఆర్ చేయలేని పని సీఎం సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు.హైడ్రా విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోదన్నారు. మల్లన్న సాగర్ భూ నిర్వాసితుల కష్టాల్లో ఉన్నప్పుడు అండగా దామోదర్ రాజానర్సింహ నిలిచారన్నారు.మంత్రి కొండా సురేఖ పై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన సదస్సు

**✻ సమాచార హక్కు చట్టం ఆక్టివిస్ట్ సొసైటీ**



జహీరాబాద్, అక్టోబర్ 01( ప్రజా జ్యోతి న్యూస్) సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సమాచార హక్కు చట్టం ఆక్టివిస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఝరాసంగం గ్రామ నివాసి ఆర్టీఐ ఆక్టివిస్ట్ సొసైటీ రాష్ట ప్రధాన కార్యదర్శి చాకలి శివకుమార్ అతిధులుగా హాజరై ఆర్టీఐ చట్టం పై సభ్యులకు అవగాహన కలిగించడం జరిగింది. అనంతరం విలేఖరు లతో మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా ప్రతి కార్యకర్త సమాచారాన్ని పొందే హక్కు చట్టంలో ఉంది అని తెలపడం జరిగింది. చట్టం పరంగా సమాచారాన్ని కోరే సామాజిక కార్యకర్తలపై దాడులు, అక్రమ కేసులు పెడితే సహించేది లేదని అన్నారు. జిల్లా కమిటీ అవినీతి పై పోరాడాలని రాష్ట్ర కమిటీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. అనంతరం ఆర్టీఐ ఆక్టివిస్ట్ సొసైటీ సభ్యులకు నియా మక పాత్రలు మరియు ఐడెంటి కార్డ్ లను పంపిణి చేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షునిగా వట్పల్లి మండల కేంద్రా నికి చెందిన శివశంకర్ ను జిల్లా అధ్యక్షులు గా నియమించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిష్ట రెడ్డి, ప్రధాన కార్యదర్శి శివకుమార్, కార్యదర్శి నరేష్, ట్రెజరీ ఖాజా మైనోద్దీన్, రాష్ట్ర సభ్యులు భారత్ కుమార్ ,మరియు జిల్లా ఉప అధ్యక్షులు నవీన్, చంద్రకాంత్ మరియు సదాశివపేట మండల కార్యకర్తలు మధు సూదన్, అహ్మద్, షహీద్, వివిధ మండలకు చెందిన కార్యకర్తలు క్రిష్ణ, రాజా రెడ్డి, క్రిష్ణ, అమెర్ తదితరులు పాల్గొన్నారు.

# యాసంగిలో వేరుశనగ సాగుపై రైతులకు అవగాహన



జగదేవపూర్,అక్టోబర్01(ప్రజాజ్యోతి)జగదేవపూర్మండలం లోని రైతు వేదిక తీగుల్ యందు రైతు సోదరులకు యాసంగి లో వేరుశనగ సాగులో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను హైదరాబాదు నుండి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ రామిరెడ్డి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పాలెం వారు శ్రవణ దృశ్యం మాధ్యమం ద్వారా రైతు సోదరులకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే రైతులు అడిగిన పలు సందేహాలకు సమాధానాలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి రాధిక, మండల వ్యవసాయ అధికారి వసంతరావు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శరణ్య, సమత, భాను ప్రకాష్, ఖలీల్, కృష్ణమూర్తి, కిరణ్ మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి రాధిక గారు మరియు మండల వ్యవసాయ అధికారి వసంతరావు తీగల్ గ్రామంలోని వరి పంటను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు ప్రస్తుతం వరి పంట పొట్ట దశ నుండి ఈనిక దశ వరకు ఉందని ఈ సమయంలో తెల్ల కంకులు రాకుండా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 s.p 2 గ్రా. లేదా ప్రొపినో ఫాస్ 2 మి. లీ లేదా క్లోరాం ట్రానిలిప్రోల్ 20 S.P 0.4 మి. లీ లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అలాగే వరిలో ఆకు ముడత నివారణకు క్లోరిపైరిపాస్ 2.5 మి. లీ లేదా ఎసిఫేట్ 1.5 గ్రా.లు లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని పోటాకు దశలో క్లోరాం ట్రానిలిప్రోల్ 20 S.P 0.4 మి. లీ లేదా కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 50 s.p 2 గ్రా.లు లేదా ఫ్లూబెండమైడ్ 20 w.d.g 0.25 గ్రా లేదా ఫ్లూబెండమైడ్ 48 S.P 0.1 మి. లీ లీటర్ నీటి కలిపి చేసుకోవాలని సూచించారు.

# ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు సరికావు

**✻ ప్రజలు మిమ్మల్ని గెలిపించింది అభివృద్ధి కోసం**
**✻ ప్రతి పక్షాలపై అబండాలు మోపడం కాదు**
**✻ మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్ గుప్తా హితవు**



కొల్చారం (ప్రజాజ్యోతి ) పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ పార్టీని కాదని ప్రజలు అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గౌరీ శంకర్ గుప్తా వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు పోతంశెట్టి పల్లి చౌరస్తా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో గౌరీ శంకర్ గుప్తా మాట్లాడుతూ సంగారెడ్డి మెదక్ రహదారిలో గుంతలు పడి నీళ్లు నిలవడంతో వాహనదారులు ఇబ్బందులు గురవుతున్నా చర్యలు అధికారులు తీసుకొకపోవడం ఏమిటని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి ప్రశ్నించిన తీరుపై కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడాని ముక్తకంఠంతో తీవ్రంగా ఖండిస్తున్నామని గౌరీ శంకర్ గుప్తా స్పష్టం చేశారు. అభివృద్ధి పట్ల దృష్టి సారించండి తప్ప ప్రతిపక్షాలపై లేని పని అబండాలు మోపి కాలం వెళ్లదీయడం సరికాదని కాంగ్రెస్ పార్టీకి హితవు పలికారు. ఎన్నికల హామీలు ఇచ్చినటువంటి మహిళా జ్యోతి పథకం ద్వారా ప్రతి ఇంటి మహిళకు 2500 రూ, రైతుబంధు, రుణమాఫీ వంటివి వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రిగా మహిళా శిశు సంక్షేమ శాఖ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సునీత రెడ్డి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సైతం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈ సమావేశంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్, ఏడుపాయల మాజీ డైరెక్టర్ కొమ్ముల యాద గౌడ్, మాజీ సర్పంచ్ లు రాజా గౌడ్,యాదగిరి, నాయకులు ముత్యం గారి సంతోష్,కాశినాథ్,సోమా నర్సింలు తదితరులు ఉన్నారు.

## బగ్గు మన్న టమాట, ఉల్లి కాయల ధర



జహీరాబాద్, అక్టోబర్ 01( ప్రజా జ్యోతి న్యూస్ ) ఝరాసంగం గ్రామ సోమవారము అంగడి బజారులో పోయే వారం కన్నా ఈ వారం ఉల్లిపాయ ధర 80 టమాట 100 రూపాయలు చేరింది వ్యాపారులు చెబుతున్న హైదరాబాద్ మలక్ పేట్ మార్కెట్ కు మహారాష్ట్ర కర్ణాటక మెదక్ కర్నూల్ నుంచి ఉల్లిపాయలు వస్తున్నా యన్నారు అక్కడ నుంచి జహీరాబాద్ కు తీసుకో రావడం వల్ల ఉల్లిపాయ ధర పెరిగిందన్నారు. వర్షాల కారణంగా కర్ణాటక నుంచి ఉల్లి దిగుమతి తగ్గిపోవడంతో మహారాష్ట్ర నుంచి దిగుమతి చేసుకోవాల్సిన అవసరం వస్తుందన్నారు. దీంతో ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు అంటున్నారు డిసెంబర్ చివరి నాటికైనా పంట చేతికి వస్తే ఈ ధర తగ్గే అవకాశాలు ఉంటాయన్నారు అప్పటివరకు ధరలు పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు.

## ముందస్తు బతుకమ్మ సంబరాల వేడుకలు

**✻ జహీరాబాద్ అరుణ హై స్కూల్**



జహీరాబాద్, అక్టోబర్ 01( ప్రజా జ్యోతి న్యూస్ ) సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ పట్టణ కేంద్రంలో అరుణ హై స్కూల్ లో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు మంగళవారం నాడు తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ పురస్కరించు కొని ముందస్తు సంబరాలను అరుణ హై స్కూల్ పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణలో ఘనంగా జరుపుకునే పండుగలలో బతుకమ్మ పండుగకు మొదటి స్థానం ఉంటుందని, తెలంగాణ ప్రజల సంస్కృతి, పండుగలను విద్యార్థులకు తెలియజేయడం కొరకు పాఠశాలలో ప్రతి సంవత్సరం వేడుకలు నిర్వహిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యా యులు అన్నారు. విద్యార్థులు వారి ఉపాధ్యాయురాలతో కలిసి ఆటపాటలతో ఘనంగా పండుగ వాతావరణంలో జరుపు కున్నారు. ఆటపాటల్లో పాల్గొన్న విద్యార్థిని లకు ప్రథమ తృతీయ బహుమతులు అందజేశారు. ముందస్తు బతుకమ్మ సంబరాలకు విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రేణుక మాతా అభిషేకం



కొల్చారం ( ప్రజాజ్యోతి ): రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోతాయని పొల్వంచ మమత విజయ్ గౌడ్ దంపతులు కోరుకున్నారు. ఆది శక్తి పరాశక్తి అయినా ఎల్లమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాల నిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 40 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పొల్వంచ మమత విజయ్ గౌడ్ దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ప్రసన్న చారి శర్మ వేద మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో ఎస్సై మహమ్మద్ గౌస్, డా రమేష్, ఏ పి ఓ మహిపాల్ రెడ్డి, మండల గౌడ సంఘం అధ్యక్షులు వెంకట్ గౌడ్ ( గజినీ ) బ్యాంక్ సిబ్బంది రమేష్, బ్రహ్మేశ్వర్ రావు, ప్రభాకర్,రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్,లక్ష్మి నారాయణ గౌడ్,సంజీవ్ రావు,శ్రీనివాస్ గౌడ్, రాజగౌడ్, రాజిరెడ్డి, దుర్గపతి,అనిల్, దుర్గ ప్రసాద్ గౌడ్ ,యాదగౌడ్, సత్య నారాయణ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్య పాఠశాలలో.. ఘనంగా సంబరాలు

పాపన్నపేట,అక్టోబర్ 01(ప్రజాజ్యోతి): మన తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ బతుకమ్మ పండుగ అని శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా పేర్కొన్నారు.మంగళవారం పాపన్నపేట పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.విద్యార్థులు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అమర్చి,సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ ఆడారు.దాండియా పాటలతో కోలాటం ఆడుతూ సందడి చేశారు.అనంతరం బతుకమ్మల ను నిమజ్జనం చేశారు.ఇందులో భాగంగా ఉపాధ్యాయులు రవి, కృష్ణ, వసుంధర, ఇందిరా, అనురాధ, సునీత, ప్రియాంక, స్రవంతి, నిర్మల, సుజాత, వనజ, శ్వేత, రేణుక, విజయ, పల్లవి, మంజుల, వసంత, దుర్గేశ్వరి,శ్వేత తదితరులు పాల్గొన్నారు.





## కాకతీయలో ఘనంగా ముందస్తుగా బతుకమ్మ సంబరాలు

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ టెక్నో హైస్కూల్ లో మంగళవారం ముందస్తుగా బతుకమ్మ సంబరాలు అంభరన్నంటాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉదయం నుంచి తంగేడు పూలు,చామంతి, గులాబీ, గునుగు వివిధ రకాల పూలతో..బతుకమ్మలను పేర్చి, నృత్యాలతో, కోలాటాలతో ,ఆడి పాడారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు జగ్గు మల్లారెడ్డి హజరై మాట్లాడుతూ మన రాష్ట్ర పండుగ బతుకమ్మను అత్యంత వైభవంగా జరపడానికి చిన్ననాటి నుండే విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాన్ని అలవర్చుకునే విధంగా తయారు చేయాలన్నారు .అనంతరం కోమటి చెరువు వద్ద ఆడి,పాడి బతుకమ్మలను కోమటిచెరువు వద్ద నిమజ్జనం చేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



నారాయణఖేడ్: పట్టణంలోని సాహితీ జూనియర్ కళాశాల మరియు శ్రీ యువ చైతన్య డిగ్రీ కళాశాల లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ చూట్టు కోలాటాలు, నృత్యాలు చేశారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ప్రిన్సిపాల్ కిషన్ మాట్లాడుతూ రకరకాల పూలను ప్రేమించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రజలదని, మహిళలకు తెలంగాణలో అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. బతుకమ్మ పండుగను కళాశాలలో విద్యార్థులు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు అనిల్ కుమార్, నరేష్ కుమార్ చారి, మారుతి రావు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



జహీరాబాద్, అక్టోబర్ 01( ప్రజా జ్యోతి న్యూస్ ) పట్టణములో స్థానిక శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. వెంకటయ్య మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుండి ఆనవాయితీగా వస్తున్న బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించడం తెలంగాణ ప్రజలందరికీ హర్షించదగ్గ విషయమని చెప్పారు. అదే విధంగా ప్రకృతిలో లభించే పూలతో చేసే బతుకమ్మ తర్వాత నిమజ్జనం చేయడం వల్ల జలం శుద్ధి అవుతుంది పర్యావరణాన్ని కాపాడిన వాళ్ళమవుతామని విద్యార్థులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. బతుకమ్మ మంచి అలంకరణ చేసిన వాటికి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూప సోనీ మాణిక్యమ్మ సువర్ణ రాజేశ్వరి అనిత సునీత శ్రీదేవి రజిని సంగీత కల్పన నాగలక్ష్మి అనసూయ పద్మ మరియు పోషకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసం సర్వే



జహీరాబాద్, అక్టోబర్ 01( ప్రజా జ్యోతి న్యూస్ ) సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బిడెకన్న గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భూ సమస్యను పరిష్క రించేందుకు గ్రామంలో సర్వేను చేపడు తున్నామని తహసిల్దార్ తిరుమలరావు తెలిపారు. సోమవారం గ్రామంలో రైతులతో పంచాయితీ కార్యాలయం ఆవరణంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యను పరిష్కరించేందుకు తాము గ్రామ శివారు లోని 42, 56 ,89,101,106, సర్వే నెంబర్ల వారిగా సర్వే చేపడుతున్నా మన్నారు. అందుకు గాను గ్రామస్తులు అంతా వారి వారి పొజిషన్ లో ఉండి సర్వే కోసం వచ్చిన అధికారులకు సహకరించాలన్నారు. ఇప్పటికే 20 సంవత్సరాల కాలంగా పట్టపాసు పుస్తకాలు రాక రైతు బంధు, బ్యాంకుల రుణాలు పొందలేక పోతున్నా మని పలువురు రైతులు సర్వేకు వచ్చిన అధికారుల ముందు మొరపెట్టుకున్నారు.

## కోర్టు ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం

పరిగి, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి):
పరిగి కోర్టు ఆవరణలో కోర్టు స్టాఫ్ న్యాయవాదులు కలసి మంగళవారం స్వచ్ఛభారత్



కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా కోర్టు పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సూపరిండెంట్ జోష్న, బెంచ్ క్లర్క్ అనిల్ తోపాటు అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యన్ శ్రీనివాస్ యాదవ్, జనరల్ సెక్రెటరీ యం భక్త కుమార్, కె వెంకట్రాములు, ట్రెజరర్ అలీముదీన్, స్పోర్ట్స్ సెక్రెటరీ రాజేందర్ గౌడ్, నర్సింహ రావు, శ్రీశైలం, శ్రీనివాస్ రెడ్డి యాదయ్య, శివ రెడ్డి, యం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో 5వ ర్యాంకు సాధించిన జీవన్గి వాసి

ఉద్యోగం రావడం ఎంతో ఆనందంగా ఉంది: కరణ్

బషీరాబాద్ అక్టోబర్01(ప్రజాజ్యోతి):



బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన కరణ్ కోట్ మొగులమ్మ అనంతప్ప కుమారుడు నిరుపేద కుటుంబంలో జన్మించిన కరణ్ ఎల్లప్ప ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు జీవన్గి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలను చదువుకున్నాడు డీఎస్సీ 2024 ఫలితాల్లో82. 20 మార్కులతో వికారాబాద్ జిల్లాలో ఎస్జీటీ ఐదో ర్యాంకు రావడం చాలా సంతోషంగా ఉందని గత రెండు మూడు సంవత్సరాల నుండి డీఎస్సీకి కష్టపడి చదివాను కోచింగ్ తీసుకున్నాను ఈ ఫలితం వెంట మా అమ్మ నాన్నల కష్ట ఫలితం ఎంతో ఉంది వ్యవసాయ కూలి పని చేసి నన్నుచదివించారు. ఆకసితో ఎంతో కష్టపడి చదివానని నా కష్టానికి ఫలితం దక్కిందని ఆ భగవంతుని కృపతో ప్రభుత్వ ఉద్యోగం రావడం దాంట్లో టీచర్ ఉద్యోగం రావడం చాలా సంతోషంగా ఉందనిఅన్నారు. వికారాబాద్ జిల్లాలో 5వ ర్యాంకు రావడంతో గ్రామ పెద్దలు నాతోటి స్నేహితులు బంధుమిత్రులు సంతోష వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్లపై వ్యాపారాలు చేస్తే చర్యలు తప్పవు

-తోపుడు బండ్లు, కూరగాయల వ్యాపారస్తులకు అవగాహన
-పట్టణ సీఐ జి సంతోష్ కుమార్
-మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి

తాండూర్ అక్టోబర్ 1 ప్రజా జ్యోతి :- ఇకపై రోడ్లను ఆక్రమించుకుని తోపుడు బండ్లపై పండ్లు ఇతరత్రా వ్యాపారాలు చేయడం , అలాగే కూరగాయల వ్యాపారస్తులతో



మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, పట్టణ సీఐ సంతోష్ కుమార్ లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మంగళవారం రోజు రైల్వే స్టేషన్ రోడ్డు మార్గంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద రోడ్లను ఆక్రమించుకొని కొనసాగిస్తున్న వివిధ వ్యాపారస్తులతో ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత రద్దీగా ఉండే ఈ రోడ్డు మార్గంలో ప్రధానంగా రైల్వే స్టేషన్, ఆసుపత్రి ఉండడంతో ట్రాఫిక్ కు ఇబ్బందులు కలుగుతున్నాయని గుర్తు చేశారు. ఇకనుంచి రోడ్ల పైన వ్యాపారాలు చేసి రోడ్లను ఆక్రమించుకుంటే మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధానంగా ఇందిరా చౌక్ నుండి రైల్వే స్టేషన్ వరకు రోడ్ల క్లియరెన్స్ కోసం ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయన్నారు.

## దామగుండం అడవిని కాపాడుకుందాం..

చైతన్య గీతంను విడుదల చేసిన కేటిఆర్

పరిగి, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి):
దామగుండం అడవి పరిరక్షణ కొరకు అరుణోదయ రాజన్న వారి బృందం రాసి పాడిన పాటను మాజీ మంత్రి కేటీఆర్, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, ఉద్యమకారుడు చెరుకు సుధాకర్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బైండ్ల విజయకుమార్, నాగేందర్ గౌడ్, యువ నాయకులు చైతన్య కిరణ్, రాజేంద్ర గౌడ్, జేఏసి చైర్మన్ దేవినొని గుడా వెంకటన్న చేతుల మీదుగా తెలంగాణ భవన్లో






మంగళవారం దామగుండం అనే పాటను విడుదల చేశారు. అదేవిధంగా దామగుండం అడవి పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్, తెలంగాణ ప్రజా యుద్ధభేరి విమలక్క, సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల మల్లేష్ కు దామగుండం అడవిని పరిరక్షణ కోసం మద్దతు ఇచ్చి ఉద్యమంలో భాగస్వామ్యం కావలసిందిగా వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో, రైతు కూలీ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నాగిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిట్, మాజీ ఎంపీపీ మల్లేష్, జేఏసి కోఆర్డినేటర్స్ సునంద బుగ్గన యాదవ్, రామన్న మాదిగ, లక్కం సత్తన్న, సత్యానంద స్వామి, ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్ పల్లి శ్రీనివాస్, బియంపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఘాట్యా నాయక్, మాజీ సర్పంచు లక్ష్మయ్య, శ్రీనివాస్ గౌడ్, జంగయ్య, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు గోవింద నాయక్, సూర్య నాయక్ మాజీ సర్పంచ్ దేవినోనిగూడ బుచ్చన్న, చెన్నయ్య యాదయ్య అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

-ఆడపడుచుల ఆనందానికి నిలువెత్తు నిదర్శనం
-తీరొక్క పువ్వులలో కొలువుతీరిన బతుకమ్మలు
-ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి

తాండూర్ అక్టోబర్ 1 ప్రజా జ్యోతి :
తాండూరు మండలం ఐనెల్లి గ్రామ శివారు మిట్టబాస్పల్లి రోడ్డు





మార్గంలో కొనసాగుతున్న తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి ఆధ్వర్యంలో మంగళవారం రోజు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల, కళాశాల విద్యార్థులతో పాటు మహిళ ఉపాధ్యాయ బృందం తీరొక్క పూలతో ఏర్పాటుచేసిన బతుకమ్మలతో సందడి చేశారు.

పాఠశాల ప్రాంగణంలో బతుకమ్మలను పూజించి తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను గుర్తు చేసుకునే విధంగా తెలంగాణ బతుకమ్మ పాటలు పాడుతూ నృత్య ప్రదర్శనలు చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యా విధానం,తెలంగాణ సాంప్రదాయ సంస్కృతికి నిదర్శనంగా ఉండే విధంగా దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగానిర్వహించే బతుకమ్మ సంబరాలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నామన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు వై ప్రకాష్ గౌడ్, ఉపాధ్యాయులు నరేంద్ర, ఆంజనేయులు, సంతోషి, అనితా, రాణి, సుష్మ క్రాంతి, పలువురు ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహా లక్ష్మి లబ్ది దారుల ప్రొసీడింగ్ పత్రముల పంపిణి

- ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన్న గారి పరశురాం రెడ్డి

పరిగి, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి):
పరిగి మండలంలోని రూప్సింగ్ తండా ఇబ్రహీంపూర్, మల్కాయ్ పేట





తండా, హిర్యా నాయక్ తండా, గడిసింగాపూర్ గ్రామాలలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు ఎంపీడీవో కరీం ఆధ్వర్యంలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన్న గారి పరశురాం రెడ్డి, గ్రామ కార్యదర్శుల, గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 వందలకే గ్యాస్ సిలిండర్ వచ్చిన లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఆరు గ్యారెంటీ ల పథకాలపై హామీ ఇచ్చిందో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంబడి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొట్టమొదటిగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం, ప్రతి ఇంటికి 200 యూనిట్ల లోపు ఉన్న కరెంటు బిల్లు మాఫీ, అదేవిధంగా ప్రతి ఒక్కరికి గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే లభించే విధంగా మహాలక్ష్మి పథకం, పేదల ఆరోగ్యం కోసం 10 లక్షల ఆరోగ్య శ్రీ పథకం అమలు చేయడంతో పాటు రైతుల కోసం దేశంలోనే ఏ రాష్ట్రంలో చేయని విధంగా రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దే అని అన్నారు. ఇంకా ఎవరికైనా పథకాలు రానిచో వారు ఎంపీడీవో ఆఫీసులో ఏర్పాటు చేసిన కౌంటర్ లో స్థానిక నాయకులు రైతుల వివరాలు అందించి రైతులకు రుణమాఫీ వచ్చే విధంగా సహకరించాలని కోరారు. ప్రజలకు ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని మండల పార్టీ అధ్యక్షుడు పరశురాం రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, పరిగి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు తౌర్య నాయక్, మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శశిధర్ రెడ్డి, పాలాది శ్రీనివాస్, వెంకట్రాంరెడ్డి, రాజా పుల్లారెడ్డి, చిన్న నరసింహులు, వెంకట్ రాములు, గోవర్ధన్ రెడ్డి, రమేష్, గోపాల్, రత్న నాయక్, మాణిక్యం, శ్రీనివాస్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో రైల్ పెయిడ్ పార్కింగ్ అమలును విరమించుకోవాలి

ఏఐఎఫ్ డివై డిమాండ్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి):
మియాపూర్,నాగోల్ మెట్రో రైల్ స్టేషన్ లలో పేడ్ పార్కింగ్ అమలు విధానాన్ని రద్దు చేయాలని ఏఐఎఫ్ డివై డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా బేగం పేట లోని మెట్రో రైల్ భవన్ లో హైదరాబాద్ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ వి ఎస్ రెడ్డి కి ప్రతినిధి బృందం వినతిపత్రం ఇచ్చింది.

ఈ సందర్భంగా ఏఐఎఫ్ డివై గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ డి మధుసూదన్ మాట్లాడుతూ. .అక్టోబర్ 6 నుండి మియాపూర్ నాగోల్ మెట్రో రైల్ స్టేషన్లలో పేడ్ పార్కింగ్ విధానాన్ని తీసుకురావాలని ఎల్ అండ్ టి, హైదరాబాద్ మెట్రో రైల్ విభాగాలు చేసిన నిర్ణయాన్ని విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.వివిధ రూపాలలో ప్రయాణికులకు అందిస్తున్న స్కీములు పొడిగిస్తున్నామని చెబుతూనే మరోపక్క మెట్రో ఛార్జీలను పెంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.మెట్రో రవాణా చార్జీల భారాన్ని,వాహనాల పార్కింగ్ చార్జీల భారం వలన వాహనదారులు ప్రయాణికులు ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతారని తెలిపారు.ఇప్పటివరకు ఉన్న పార్కింగ్ స్థలాలలో వాహనాలకు భద్రతా లేకపోవడం,సరైన సౌకర్యాలు కల్పించకపోవడం లాంటివి ఎదురవుతున్న తరుణంలో ప్రయాణికుల నుండి పార్కింగ్ ఛార్జీలు వసూలు చేయడానికి ఎల్ అండ్ టి హైదరాబాదు మెట్రో రైల్



సంస్థలు చేస్తున్న ప్రణాళికను విరమించుకోవాలని ఏఐఎఫ్ డివై గ్రేట్ హైదరాబాద్ కమిటీ డిమాండ్ చేస్తుందని అన్నారు.కార్యక్రమంలో ఏఐఎఫ్ డివై గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సభ్యులు ఈ దశరథ్ నాయక్, డి.శ్రీనివాసులు,తేజ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు కృషి: కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి)
శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్ప లో సీసీ రోడ్డు, డ్రైనేజీ,వివిధ సమస్యలపై పర్యటించి పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.రాజీవ్ గృహకల్ప బస్తీలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ తెలిపారు.పాదయాత్రల ద్వారా ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు జవాబుదారీగా పనిచేస్తున్నట్లు తెలిపారు.నేరుగా బస్తీ వాసులను కలుసుకుని స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు స్థానికులు తమ బస్తీలో డ్రైనేజీ,త్రాగునీటి పైప్ లైన్ నిర్మాణాలు చేపట్టిన తరువాత రోడ్డు నిర్మాణం చెప్పట్టాలని కోరారు.అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..రాజీవ్ గృహకల్ప లో దాదాపుగా సీసీ రోడ్లు పూర్తవ్వగా మిగిలిన కొన్ని చోట్ల నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.స్థానికుల విజ్ఞప్తి మేరకు డ్రైనేజీ, త్రాగునీటి పైప్ లైన్ ఏర్పాటు సాధ్యసాధ్యలను పరిశీలించి పైప్ లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు.బస్తీల్లో పారిశుధ్యం,వీధి దీపాల నిర్వహణను గాడిలో పెట్టాలని ఆ విభాగల అధికారులకు ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం బస్తీలలో,కాలనీలలో విస్తృతంగా పాదయాత్రలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం లింగంపల్లి రైల్వే స్టేషన్ అండర్ బ్రిడ్జి వద్ద నూతనంగా నిర్మిస్తున్న బాక్స్ నాలా కల్వర్ట్ పనులను సంబంధిత అధికారులతో కలిసి పర్యవేక్షించారు.పనుల విషయంలో రాజీ పడవద్దని,నాణ్యత ప్రమాణాలి పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ డీఈ ఆనంద్, జిహెచ్ఎంసీ శానిటేషన్ ఏ ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీకాంత్, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, వార్డ్ మెంబర్ శ్రీకళ, బసవయ్య, బస్వరాజ్, కుటుంబరావు, వెంకటేశ్వర్లు,యోగి, మహేందర్, సారయ్య,ఠాగూర్ విశాల్,తిరుపతయ్య, కొండల్, మహిళా నాయకురాళ్లు చంద్ర కళ,కుమారి, కళ్యాణి, లక్ష్మి,గౌసియా, ఫాతిమా,ప్రవళిక, శశికళ, జమ్మయ్య,జిహెచ్ఎంసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మెడల్ , ప్రశంసా పత్రం బహుకరించిన స్కూల్ ఫౌండర్

కొడంగల్ అక్టోబర్ 01 ప్రజా జ్యోతి న్యూస్ :
ఇండియన్ టాలెంట్ ఓలంపాడ్ ఎగ్జామ్ లో సత్తా చాటిన నవిన ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు.. జాతీయస్థాయిలో స్టేట్ పదో ర్యాంకు సాధించిన



రబియా జీనత్. 9%ష్ట్ర% క్లాస్, స్టేట్ 23 ర్యాంక్ సాధించిన విశాల్ మూడో తరగతి, క్లాస్ టఫర్స్ ,శివకుమార్, శరత్ కుమార్, వీరందరికీ స్కూల్ ఫౌండర్ వెంకటయ్య, ప్రిన్సిపాల్ డివి.నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష , ఉపాధ్యాయ బృందంతో కలిసి సర్టిఫికెట్స్ ,మరియు గోల్డ్ మెడల్స్ అందజేశారు. అనంతరం స్కూల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం జనార్ధన్ , అత్తిఇక్, శకుంతల , నాగేంద్రమ్మ ,మేరాజ్ బేగం, సనా బేగం, ప్రభాకర్ , ఫాతిమా, నాజియా, అరుణ జ్యోతి, సంగీత , అరుణ , సునీత, అస్మిత మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి లీగల్ సెల్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా అశోక్ రెడ్డి

కల్హేర్, 1 అక్టోబర్ (ప్రజాజ్యోతి):
సంగారెడ్డి జిల్లా లోని నారాయణఖేడ్ మండలం చందాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది అశోక్ రెడ్డికి



టీపీసీసీ లీగల్ సెల్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా నియమితుల య్యారు. మంగళవారం గాంధీభవన్ లో బాధ్యతలు స్వీకరించారు. టి పి సి సి లీగల్ సెల్ స్టేట ఉపాధ్యక్షుడుగా బాధ్యతలు అప్పగించి నందుకు ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి, టిపీసీసీ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఖేడ్ ప్రాంత నాయకులు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆరోగ్య భద్రతనిచ్చేది.. సీఎం సహాయ నిధి: ఎమ్మెల్యే కెపి వివేకానంద్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 1(ప్రజా జ్యోతి )
పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 125 - గాజులరామారం డివిజన్ కైసర్ నగర్, హెచ్ఏఎల్ కాలనీ లకు



చెందిన బుట్టి, సంపూర్ణల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బుట్టి తండ్రి జోషెడ్ (రూ.50,000/-), సంపూర్ణ భర్త పి. వెంకటేశ్వర రెడ్డి (1,10,000/-) లకు మంజూరు చేయించి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూసే వారికి సీఎం సహాయనిధి ఎంతో భరోసానిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు/అక్టోబర్01 (ప్రజాజ్యోతి)
జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి సంపూర్ణ




సహకారం అందిస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన నూతన విద్యార్థుల సమ్మేళన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో కళాశాల విద్య అత్యంత కీలకమని అన్నారు. భవిష్యత్తుకి పునాదివేసే కళాశాల విద్యను శ్రద్ధతో అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విజ్ఞప్తి చేశారు. కళాశాల అభివృద్ధి గతంలో సి.ఎస్.ఆర్ నిధులు కేటాయించామని గుర్తు చేశారు. కార్పొరేట్ కళాశాలకు దీటుగా కళాశాలను తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్,వైస్ ఎంపీపీ గంగు రమేష్,మాజీ ఎంపీటీసీ జానా బాయి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్డే క్రిష్ణ, మాజీ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,ఎంపీ అశోక్,రాజు గౌడ్,కరుణాకర్ గౌడ్,జింకల రవి,గంగు రాజు,నరబోయిన శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ముందస్తు బతుకమ్మ సంబరాలు

రామగిరి, అక్టోబర్ 01 (ప్రజా)జ్యోతి) :
మండలంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గునుగు, బంతితో పాటు వివిధ



రకరకాల పూలతో బతుకమ్మను అందంగా ముస్తాబు చేసి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా డీజే పాటలకు నృత్యాలు చేస్తూ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా మంత్రిని ట్రోలింగ్ చేయడం సిగ్గుచేటు

జమ్మికుంట, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి) :
రాష్ట్ర మంత్రి కొండ సురేఖ పై బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోషల్ మీడియా వేదికగా చేస్తున్న



అసత్య ప్రచారాల పట్ల హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక మహిళా అని చూడకుండా రాష్ట్ర మంత్రిని అవమానపరచ డం ఎంత వరకు సమంజసం అని గతంలో కూడా భారాసకు చెందిన నాయకులు మంత్రుల పట్ల సాక్షాత్తు రాష్ట్ర మాజీ గవర్నర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు. సమాజంలో దేనికైనా కొంత హద్దు ఉ ంటుందని దాన్ని దాటి ప్రవర్తించకూడదని అన్నారు. మంత్రిపై ఇలాంటి చిల్లర ట్రోలింగ్లు చేస్తున్న వారిని గుర్తించి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని పోలీసువారిని కోరారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతమైతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## వేధింపులు తాళలేక వివాహిత బలవన్మరణం..

కోనరావుపేట అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):
అత్తింటి వారి వేధింపులు తాళలేక వివాహిత బలవన్మరణానికి పాల్పడిన సంఘటన రాజన్న



సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.కోనరావుపేట ఎస్సై కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు అల్లెపు జ్యోతి 23,తన భర్త శ్రీనివాస్,మామ మల్లయ్య, ఆడ పడుచు,చిన్నత్త,సొంత యారాలు, వేధింపులు తాళలేకనే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని మృతురాలి తండ్రి ఉప్పు ఎల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. కాగా మృతురాలుకు ఇద్దరు కూతుర్లు మన్విత 3 సంవత్సరాలు,హిరణ్య 18 నెలలు ఉన్నారు.

## అంబేద్కర్ సార్వత్రిక దూరవిద్య ప్రవేశాల గడువు పెంపు

### అక్టోబర్ 15 వరకు పోడగింపు: ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్

జమ్మికుంట, అక్టోబర్1( ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం దూరవిద్య లో బిఏ, బికాం,



బిఎస్సీ కోర్సులు అడ్మిషన్లకు దరఖాస్తు గడువును ఈ నెల 15 వ తేది వరకు పోడగించినట్లు ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్, కోఆర్డినేటరీ డాక్టర్ కె. రాజేంద్రం ఒక ప్రకటన లో తెలిపారు. ప్రవేశాలుం సంబంధించిన సమాచారం కోసం 7382929775 నంబర్ ని కానీ ప్రభుతో డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ కి నేరుగా వచ్చి సంప్రదించాలని సూచించారు.

## మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు సన్మానించిన పోస్ట్ ఆఫీస్ సిబ్బంది

జమ్మికుంట, అక్టోబర్1( ప్రజా జ్యోతి): గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ భారత్ కార్యక్రమాలను పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలోని ప్రధాన తపాలా కార్యాలయం పోస్ట్ మాస్టర్ ఉకంటి మహేందర్, సిబ్బంది తో కలిసి మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను తపాల కార్యాలయానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్ర పటానికి పూల మాలతో నివాళులు అర్పించి గాంధీజీ కలలు కన్న పరిశుభ్ర భారతావనిని నిర్మించడంలో పారిశుధ్య కార్మికులు ముందు ఉన్నారని, అదే లక్ష్యంతో దేశ పౌరులందరు భాగస్వాములు కావాలని పోస్ట్ మాస్టర్ యు మహేందర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సన్మానం పొందిన పారిశుధ్య కార్మికురాలు రాచపెల్లి కాంతమ్మ, రాచపాల్లి లూల, మాటూరి పద్మ, పోస్టల్ సిబ్బంది రాజు, సందీప్, తిరుపతి నాయక్, హరీష్, స్వామి, సతీష్, రాజేష్, శివాజీ, రాము అపూర్వ, శివం, గోరవ్, అనిల్, నూక సదానందం పాల్గొన్నారు.



## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ..

### పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్

సుల్తానాబాద్,అక్టోబర్ 1 ( ప్రజా జ్యోతి) :
తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.చిన్నపిల్లలు, విద్యార్థినిలు, మహిళా ఉ పాధ్యాయురాలు పూలతో బతుకమ్మలను తయారు చేసి పిల్లలతో కలిసి కోలాటంతో బతుకమ్మ పాటలపై నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపాల్ కృష్ణప్రియ మాట్లాడుతూ ఇది తెలంగాణలో చారిత్రాత్మకమైన పండుగ కాకతీయ కాలంలో జరిగిన ఒక యదార్ధ గాధ ఆధారంగా ఈ పండుగ ఆచరణలోకి వచ్చిందని అన్నారు. బతుకమ్మను అమ్మవారి స్వరూపంగా



కాలానుగుణంగా గుమ్మడి పూలు, తంగేడు పూలు పలు రకాల పూలతో గుండ్రంగా పేర్చి మధ్యలో గౌరీ దేవిని పెట్టి అత్యంత భక్తిశ్రద్ధలతో



పూజించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. తొమ్మిది రోజులపాటు మహిళలు మాత్రమే జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని, తెలంగాణ ప్రజల సంస్కృతికి ప్రతీక అని, మహిళలను ఒక్కచోటకు చేర్చి ఆరోగ్యం, ఆనందాన్ని అందించే పండుగ బతుకమ్మ పండుగని విద్యార్థుల కు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాల బృందం, తల్లిదండ్రులు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు

### మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు

సుల్తానాబాద్ అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)
బతుకమ్మ దసరా పండుగలకు మున్సిపల్ పరిధిలో అన్ని వసతులు కల్పిస్తున్నట్లు చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు తెలిపారు. మంగళవారం

ఇరువైపులా లైటింగ్ సిస్టమ్ ఏర్పాట్లు చేస్తున్నామని నూతనంగా మట్టి పోసి చదును చేపించి మహిళలు బతుకమ్మలు నిమజ్జనం చేసే విధంగా సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు స్థానిక చెరువు కట్ట సమీపాన చివరి



స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని కాలనీలలో బతుకమ్మలు ఆడే ప్రదేశాలలో స్థలాలను శుభ్రపరుస్తూ లైటింగ్ బల్స్ ఏర్పాటు చేస్తున్నామని అలాగే ముఖ్య కూడలిలలో లైటింగ్ తో పాటు కాలనీలలో అన్ని వాడల్లో విద్యుత్ దీపాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఇబ్బందులు లేకుండా రహదారులు శుభ్రపరుస్తూ స్థానిక చెరువు కట్ట సమీపన చెరువు కట్టను శుభ్రపరచడంతో పాటు కట్టకు రోజు వైద్య సదుపాయం తో పాటు లైటింగ్ సిస్టమ్, పోలీస్ సిబ్బంది, భారీకేడ్లు తోపాటు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆకుల వెంకటేష్, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కౌన్సిలర్లు పసెడ్ల మమత సంపత్, కూకట్ల గోపి, చింతల సునీత రాజు, అనుమల అరుణ బాబురావు, రెవెల్లి తిరుపతి, దున్నపోతుల రాజయ్య, గుర్రాల శ్రీనివాస్, కోఆప్షన్ ఫాతిమా ఖలీం, మేనేజర్ అలిమొ ద్దీన్, ఎ ఈ సతీష్,సిబ్బంది లతోపాటు పలువురు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా మార్చాలి

### హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కి వినతి

జమ్మికుంట, అక్టోబర్1( ప్రజా జ్యోతి):
హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మేజర్ గ్రామ పంచాయతీని గ్రేడ్ 3 మున్సిపాలిటీగా నవికరించాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కి వినతిపత్రం అందజేశారు.. వొడితల ప్రణవ్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి మున్సిపల్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ దాన కిషోర్ కి వినతి పత్రములు అందించాలని కోరినట్లు టిపిసిసి కోఆర్డినేటర్ తౌటం రవీందర్ తెలిపారు.. కమలాపూర్ గ్రామాన్ని మున్సిపాలిటీగా మార్చుటకు ప్రణవ్ కృషి చేయాలని కోరినట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో టిపిసిసి కోఆర్డినేటర్ తౌటం రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ బాలసాని రమేష్ గౌడ్, గుండపు చరన్ పటేల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేశిని ఐలయ్య గౌడ్, మౌటం కుమారస్వామి, కంభంపాటి ప్రసాద్, బాలాపురి కనక రత్నం, బొల్లం రాజిరెడ్డి, విష్ణుదాసు, వంశీధర్ రావు, పోడేటి బిక్షపతి, శనిగరం రమేష్, మోడెం శివ, రెక్కల



నారాయణరెడ్డి, గొట్టే రవి, గట్టు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు..

## ఆల్ఫోర్స్ లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

సుల్తానాబాద్ అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన మన బతుకమ్మ పండుగ మహిళలకు అత్యంత ఇష్టమైనదని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల తెలిపారు . తెలంగాణకు ప్రత్యేకమైన గుర్తింపును తీసుకొచ్చిన ఈ పం డుగను ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. డిజిటల్ యుగంలో పండుగలకు ప్రాధాన్యత తగ్గుతున్నప్పటికీ ఆల్ఫోర్స్



అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పండుగల యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియచెప్పడంలో అల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ముందుం టాయని అందులో భాగంగానే బతుకమ్మ పండుగ సందర్భంగా ముందస్తుగా విద్యార్థులకు బతుకమ్మ వేడుకలను నిర్వహించామని విద్యాసంస్థలు విద్యార్థులను ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు .దీంతో వారిలో చైతన్యం ఏర్పడి పండుగలకు పూర్వవైభవం తీసుకురావడంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎల్లప్పుడు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం పెద్దపెద్ద బతుకమ్మలను పేర్చి బతుకమ్మల చుట్టూ విద్యార్థినీలతో పాటు మహిళా అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని పాటలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఎస్ఇఎస్ విద్యార్థుల అ"పూర్వ" సమ్మేళనం



ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో:
1993-96 బ్యాచ్ డిగ్రీ చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నాటి కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.సదాశివ శర్మ పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ మానవతా విలువలు సన్న గిల్లుతున్న ఈ రోజుల్లో దాదాపు మూడు దశాబ్దాల క్రితం డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను గుర్తుంచుకొని సాదరంగా ఆహ్వానించి సత్కరించడం ఆనందంగా,గర్వంగా ఉందని పూర్వ విద్యార్థులను ఆయన అభినందించారు .విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె.మహేశ్వర్, కరీంనగర్ ఆర్. డి. ఓ, జి. మల్లారెడ్డి, జయపాల్ రెడ్డి, రాంరెడ్డి, వేణు గోపాల్ రెడ్డి,హరి ప్రసాద్, చంద్రకళ, శ్రీనివాస్, మదన్ బాబు రాం మోహన్, నిర్వాహకులు ప్రకాశ్, రాజిరెడ్డి, లక్ష్మణ్,శ్రీనివాస్, సతీష్,కిరణ్, వెంకటేశ్వర్ రావు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్రెపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు.

సుల్తానాబాద్, అక్టోబర్ 1( ప్రజా జ్యోతి): మండలంలోని గర్రెపల్లి గొల్లవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దుగ్యాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అరుణ అంగన్వాడి టీచర్ స్వర్ణలత విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బేషరతుగా వంద శాతం రుణమాఫీ చేయాలి

### పెద్దపెల్లి జిల్లా కలెక్టర్‌కు బిఆర్ఎస్ వినతి

గోదావరిఖని , అక్టోబర్ 1(ప్రజాజ్యోతి) :
ఎలాంటి షరతులు లేకుండా రైతులకు వంద శాతం రుణమాఫీచేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో పెద్దపల్లి లోని రైతులందరికి వంద శాతం ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని మాజీ ఎమ్మెల్యే జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. జిల్లాలోని రైతులందరికి రుణమాఫీ చేయాలని కోరుతూ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మాజీ ఎమ్మెల్యే, దాసరి



మనోహర్ రెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ పుట్ట మధుకర్ తో కలిసి పెద్దపల్లి ఆడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ ఎన్నికలు సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులందరికి రుణమాఫీ చేస్తామని హామి ఇచ్చి అధికారంలోకి వచ్చారని,ఇపుడు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో నాయకులు రఘువిర్ సింగ్ దాసరి ఉషా పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థి

జమ్మికుంట,అక్టోబర్1( ప్రజా జ్యోతి):
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో 10 వ తరగతి చదువుతున్న గోపీచంద్ ఈ




నెల అక్టోబర్3 నుండి 5 తేదిలలో మహబూబ్ నగర్ లో జరిగే రాష్ట్రస్థాయి హాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ లచ్చయ్య ఒక ప్రకటనలో తెలిపారు..ఈ సందర్భంగా గోపీచంద్ ను పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ లచ్చయ్య ఎస్ వి పి రామ్ సింగ్, పి డి జగదీష్, పి ఈ టి సుమన్ , ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఎంబిబిఎస్ సిట్ సాధించడం మండలానికే గర్వకారణం

- ఎర్ర ప్రజ్ఞ ని ఘనంగా సన్మానించిన బిజెపి నాయకులు
- లక్ష్య సాధనలో విద్యార్థులు ప్రతిభ చాటాలి
- బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి

మల్లాపూర్ అక్టోబర్ 01,ప్రజాజ్యోతి :
మల్లాపూర్ మండల కేంద్రనికి చెందిన ఎర్ర నాగరాజ్‌కూతురు ఎర్ర ప్రజ్ఞ సూర్యాపేట గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్‌సాధించడం మండలం గర్వించదగ్గ విషయం అని బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ గతంలో పదో తరగతి ఫలితాల్లో మండల టాపర్ గా నిలిచి ఆనాడు ఎంబిబిఎస్ చేయడంఎర్ర ప్రజ్ఞ లక్ష్యం అని చెప్పిన మాటలను గుర్తుచేశారు. ఎంబిబిఎస్ చదవడమే లక్ష్యం గా ముందుకు కదిలి మాట ప్రకారం గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో సీట్ సాధించినందుకు సంతోషంగా భావిస్తూ మంగళవారం ఎర్రపజ్ఞ కి వారి ఇంటికి వెళ్లి శాలువాతో చిరు సన్మానం చేసారు.ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యదర్శి ఎర్ర లక్ష్మి, మల్లాపూర్ బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు ముష్కరి రాజకుమార్, మండల ఉపాధ్యక్షులు లవంగ శివ, బండి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట మండల ఇంచార్జ్ విద్యాధికారిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట, అక్టోబర్1( ప్రజా జ్యోతి):
ఇల్లందకుంట మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇంచార్జ్



మండల విద్యాధికారి రాములు నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో నాయకులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమ వంతుగా కృషి చేయాలని ప్రతి విద్యార్థికి పుస్తక పఠనం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు మూత్రశాలలు వినియోగించుకునే విధంగా తీర్చు దిద్దాలని సూచించారు..ప్రవేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన జరిగేలా పటిష్టమైన ప్రణాళికలు ఏర్పాటు చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో గోడిశాల పరమేష్ , గంగారపు మహేష్ ,సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఒకేసారి 4 ప్రభుత్వ కొలువులు

### -పట్టుదలతో కష్టపడి సాధించిన కోటేశ్వరరావు

ఇల్లందు, అక్టోబర్ 1, ప్రజాజ్యోతి:
పట్టుదలతో కష్టపడి చదివి ఒకేసారి 4 ప్రభుత్వ కొలువులను కొంపెల్లి కోటేశ్వరరావు సాధించాడు. ఇటీవల విడుదల చేసిన డిఎస్సి 2024 ఫలితాలలో సోషల్ విభాగంలో జిల్లా ప్రధమ ర్యాంక్ సాధించాడు.



అదేవిదంగా గురుకులం, గ్రూప్-4, గ్రూప్ -1 ప్రిలిమ్స్, హాస్టల్ వెల్ఫేర్ ఉద్యోగాలలో ర్యాంకులు సాధించాడు. కాంపెల్లి కోటేశ్వరరావు పెద కుటుంబంలో పుట్టి ఒకేసారి 4 ప్రభుత్వ కొలువులు సాధించడం గర్వకారణం. డిఎస్సిలో ఉద్యోగం సాధించడం తన కోరికని, ఉపాధ్యాయ వృత్తిలో రాణించడం కోసం ఈ పరీక్షల్లో విజయం సాధించడం జరిగిందని కోటేశ్వరరావు తెలిపారు. ఒకేసారి నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు రావడం పట్ల అతను కుటుంబ సభ్యులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ ప్రజల సాంస్కృతిక చిహ్నాం బతుకమ్మ

ఇల్లందు, అక్టోబర్ 1, ప్రజాజ్యోతి:
తెలంగాణ ప్రజల సాంస్కృతిక చిహ్నాం బతుకమ్మ అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. వై. చిన్నప్పయ్య అన్నారు. మంగళవారం ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో కళాశాలలో బతుకమ్మ




వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రకరకాల పూలను సేకరించి కళాశాల నందు స్వయంగా బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో కేవలం పూలను ఆరాధిస్తూ 9 రోజులపాటు కులాలాకతీతంగా సామాజికంగా నిర్వహించే బతుకమ్మ కేవలం తెలంగాణ రాష్ట్రానికే ప్రత్యేకత అన్నారు. తెలంగాణ ప్రజల సాంస్కృతిక చిహ్నాం బతుకమ్మ అని, బతుకమ్మ పండుగ విశిష్టత ఎంతో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి. ప్రభాకర్ రావు, డా. బి. శ్రీదేవి, పి. కృష్ణవేణి, డా. బి. నాగేశ్వరరావు, డా. వెంకటేశ్వరరావు, డా. శ్రీరామ రాకేష్, పి. వెంకటేశ్వర్లు, జి. శేఖర్, టి. రాజు, బి. సరిత, టి. సురేంద్ర కుమార్, ఎస్. ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలలో బతుకమ్మ సంబరాలు

### తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ సంబరాలు

చంద్రుగొండ, అక్టోబర్ 1, ప్రజా జ్యోతి:
తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే పండుగ బతుకమ్మ సంబరాలని చంద్రుగొండ






మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయునిలు బతుకమ్మలు పేర్చి ఘనంగా పండుగ సంబరాలను జరుపుకున్నారు. మండల పరిధిలోని గుర్రాయి గూడెం, సెయింట్ జోసెఫ్ పాఠశాల ,చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తదితర పాఠశాలల్లో తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే బతుకమ్మ సంబరాలు గురించి విద్యార్థులకు తెలుపుతూ బతుకమ్మల పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. నేటి నుండి పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించడంతో ముందస్తుగానే పాఠశాలలో సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలు సెయింట్ జోసెఫ్ పాఠశాల ప్రిన్సిపాల్ లత, ఉపాధ్యాయినిలు గుర్రాయి గూడెం పాఠశాల హెడ్మాస్టర్ ప్రవీణ, ఉపాధ్యాయురాలు కృష్ణకుమారి ,తిప్పనపల్లి పాఠశాల హెచ్ఎం ఇస్లావత్ వీరన్న విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి రోల్ ప్లే పోటీలలో ద్వితీయ స్థానం సాధించిన జిహెచ్ఎస్ విద్యార్థులు

టేకులపల్లి, అక్టోబర్ 01, ప్రజాజ్యోతి :
తెలంగాణ విద్యాశాఖ ఎస్ పిడి ఆదేశానుసారం సెప్టెంబర్ 30న నిర్వహించిన రోల్ ప్లేపోటీల్లో విద్యార్థులు ద్వితీయస్థానం సాధించారు.ప్రభుత్వఉన్నత పాఠశాలలోచదువుతున్న విద్యార్థులు జిల్లాస్థాయిరోల్ ప్లే పోటీల్లో మంచి ప్రతిభకనబరిచి ద్వితీయ స్థానం కైవసంచేసుకోవడం జరిగింది.రోల్ ప్లే ప్రతిభకనబరిచిన విద్యార్థులుఎం.తేజస్విని, బి.నిహారిక,ఎండి.నజీబా,బి నందిని లను ప్రాథమిక ఉన్నత పాఠశాలప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందిచారు.విద్యార్థులు గైడెన్స్ గాఎం.రవీందర్,సిహెచ్ పద్మావతి వ్యవహరించారు.



# క్వార్టర్స్ కేటాయింపులో వసూలు రాజులెవ్వరూ.. ?

### -చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలు... ?

### -కొందరికి ఏళ్ల తరబడి రెంట్ వసూలు చేయని వైనం...!

సింగరేణి సంస్థలోని క్వార్టర్ల కేటాయింపులో నియమ నిబంధనలు పాటించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. సంస్థ నిబంధనల ప్రకారం సింగరేణి కార్మికులు ఉచితంగా, ప్రభుత్వం ఉద్యోగులైన రెవెన్యూ, అటవీ శాఖ, సంస్థలోని పలు విభాగాల కాంట్రాక్టు వారికి రెంట్ ప్రాతిపదికన క్వార్టర్లలను కేటాయించడం జరుగుతుంది. అంతేకాకుండా సంస్థలో అప్రెంటిస్ చేసే వారికి 2 నుంచి 3 నెలల పాటు క్వార్టర్లను కేటాయిస్తారు. కానీ ఇంత వరకు బాగానే ఉన్నకాని బయట వ్యక్తులకు క్వార్టర్లను ఇస్తే కొంతమంది అనధికారికంగా రెంట్ తీసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా కాంట్రాక్టు కార్మికులకు సైతం క్వార్టర్లను కేటాయించి రెంట్ వసూలు చేయడంలో పక్షపాతంగా వ్యవహారిస్తున్నట్లు విమర్శలు లేకపోలేదు. మరి కొందరికి సంస్థ నిబంధనల ప్రకారం ఒక్క ఏడాది క్వార్టర్ కేటాయించి సమయం అయిపొయిన కానీ కొన్ని ఏళ్ల తరబడి ఆ క్వార్టర్స్ లోనే తిష్ట వేసుకొని ఉంటూ ఈ మధ్య కాలంలో అప్పగించినట్లు సమాచారం. సుమారుగా 8 ఏళ్ల వరకు ఆ క్వార్టర్ లో ఉన్నప్పటికీ ఇప్పటివరకు సుమారుగా రూ. 3 లక్షల వరకు పెండింగ్ రెంట్ చెల్లించలేదనేది పక్కా సమాచారం. అసలు ఆ పెండింగ్ రెంట్ ఎవరు చెల్లిస్తారని, ఆ కాంట్రాక్టు ఉద్యోగి వద్ద నుంచి ఎందుకు వసూలు చేయడం లేదు... ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అనేది తెలియాల్సి ఉంది. ఆ కాంట్రాక్టు ఉద్యోగిపై ఎందుకంత అనుకూలతనో అర్ధం కాని పరిస్థితి. అంతేకాకుండా సంస్థ కాంట్రాక్టు సంస్థల పేరుతో తీసుకున్న క్వార్టర్లను కిరాయిలకు ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. మరి ముఖ్యంగా గత కొన్ని ఏళ్ల క్రితం జేకే 5 ఓసి ఏర్పాటు కోసం భూనిర్వాసితులకు నష్టపరిహారం, స్థలం, ఇండ్లను మంజూరు చేయడం జరిగింది.




- -అందరికి ఒకే న్యాయం ఉండదా..?
- -ఓ కాంట్రాక్టు ఉద్యోగికి ఏళ్ల తరబడి క్వార్టర్ కొనసాగింపు...?
- -భారీగా పేరుకుపోయిన రెంట్ బకాయి..!
- -వసూలు చేయడంలో తాత్సారం ఎందుకో...!
- -అందరి వద్ద వసూలు చేస్తూ ఆ ఒక్కరిపై ఎందుకంత అనుకూలత...?
- -కేటాయించిన క్వార్టర్లను కిరాయికి ఇస్తున్న కాంట్రాక్టు కార్మికులు...?
- -రూ. 3 నుంచి రూ. 4 వేలు వసూళ్లు....?
- -సుమారుగా రూ. 50 లక్షల బకాయిలు..!
- -పూర్తి స్థాయిలో విచారణ చేస్తే మరెన్నో బహిర్గతం...!
- -ఉన్నతాదికారులు జర దృష్టి సారించరూ...!

ఇల్లందు, అక్టోబర్ 1, ప్రజాజ్యోతి:
ఇప్పటివరకు ఇంకా భూనిర్వాసితుల పేరుతో క్వార్టర్లను కేటాయించడం ఏమిటో అర్ధం కానీ పరిస్థితి. అసలు భూనిర్వాసితుల పేరుతో బయట వ్యక్తులు ఉంటున్నట్లు సమాచారం. భూనిర్వాసితులు కానీ వారికి ఎలా క్వార్టర్లను కేటాయించారనేది స్పష్టత రావాల్సి ఉంది. భూనిర్వాసితులకు అన్ని విధాలుగా సంస్థ న్యాయం చేసిన కానీ ఇంకా క్వార్టర్లలో ఉండడం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇలా ఇస్తానుసారంగా క్వార్టర్ల కేటాయింపు వల్ల ఇల్లందు ఏరియాలో సుమారుగా రూ. 50 లక్షల వరకు కిరాయి బకాయిలు పెరిగిపోయినట్లు పక్కా సమాచారం. ఏళ్ల తరబడి అనధికారికంగా క్వార్టర్లను వినియోగించుకొని రూ. లక్షల్లో రెంట్ ఇవ్వకుండా వెళ్లిన వారి బకాయిలు ఎవరు చెల్లిస్తారు.. ఎవరు ఆ బాధ్యత తీసుకుంటారో అర్థం కానీ పరిస్థితి. క్వార్టర్లను సంస్థకు అప్పగించిన వారి వద్ద నుంచి ఎలా రెంట్ వసూలు చేస్తారో తెలియని పరిస్థితి. వారు క్వార్టరర్స్ ను ఖాళీ చేసి సంస్థకు అప్పగించే క్రమంలో అసలు ఇంత రెంట్ బకాయి ఉందో చూసి, అప్పుడే ఆ బ్యాలెన్స్ రెంట్ వసూలు చేయకుండా ఇప్పుడు ఎలా వసూలు చేస్తారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అంతేకాకుండా కాంట్రాక్టు ఉద్యోగుల పేరుతో క్వార్టర్లను తీసుకోని వారు అందులో ఉండకుండా బయట వ్యక్తులకు రూ. 3 నుంచి రూ. 4 వేలు వసూలు చేస్తూ, ముందస్తుగానే అడ్వాన్స్ ను భారీగానే తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ రెంట్ విషయంపై అధికారులు పూర్తి స్థాయిలో విచారణ నిర్వహిస్తే మరెన్నో అక్రమ క్వార్టర్ల నియామకాలు బయట పడే అవకాశం లేకపోలేదు. ఇలా నిబంధనలను తుంగలో తొక్కి ఇస్తానుసారంగా క్వార్టర్ల కేటాయించి ఏళ్ల తరబడి వాటిని వినియోగించుకొని రూ. లక్షల్లో రెంట్ ఎగ్గొట్టిన వారిని గుర్తించి త్వరితగతిన వసూలు చేయాలని లేని యెడల ఇలానే రెంట్ రూపంలో బకాయిలు పెరిగే అవకాశం లేకపోలేదని, ఆ దిశగా అధికారులు ముందుకు సాగాలని పలువురు కార్మికులు కోరుతున్నారు.

### క్వార్టర్ల రెంట్ ను తప్పనిసరిగా వసూలు చేస్తాం

జీవి. మోహన్ రావు, డిజియం (పర్సనల్ ), ఇల్లందు ఏరియా

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో క్వార్టర్ల బకాయిలను త్వరితగతిన వసూలు చేస్తాం. సుమారుగా రూ. 50 లక్షల వరకు క్వార్టర్ల రెంట్ బకాయిలు ఉన్నాయి. క్వార్టర్ల రెంట్ ను ఎస్టేట్ విభాగం వారు వసూలు చేస్తారు. తప్పనిసరిగా ప్రతి నెల క్వార్టర్ల రెంట్ చెల్లించాలి. 2 నెలలకు ఒకసారి రివ్యూ చేసి వారికి నోటీసులు పంపడం జరుగుతుంది. అయినా కానీ చెల్లించని క్వార్టర్లకు విద్యుత్ సరఫరా, నీటి పంపు కనెక్షన్ ను తొలగిస్తాం. కాంట్రాక్టు ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయించడం జరగదు. అలా ఏమైనా క్వార్టర్లను కేటాయించినట్లు తెలిస్తే క్వార్టర్లను స్వాధీనం చేసుకుంటాం. భారీగా పెరిగిపోయిన క్వార్టర్ల రెంట్ ను త్వరలోనే వసూలు చేయడం జరుగుతుంది. సంస్థ నిబంధనల మేరకే క్వార్టర్లను కేటాయిస్తాం.



## 123 శాతం ఉత్పత్తి సాధించిన ఇల్లందు ఏరియా

ఇల్లందు, అక్టోబర్ 1, ప్రజాజ్యోతి:
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాకు సెప్టెంబర్ నెలలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 2.58 లక్షల టన్నుల లక్ష్యానికి గానూ 3.18 లక్షల టన్నులతో 123 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందని ఏరియా జియం జాన్ ఆనంద్ తెలిపారు. మంగళవారం స్థానిక జియం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. 0.51 లక్షల టన్నుల బొగ్గును రైల్వే మార్గం, 0.59 లక్షల టన్నులు రోడ్డు మార్గం, ఆర్సిహెచ్పి ద్వారా 2.03 లక్షల టన్నులతో మొత్తం 3.13 లక్షల టన్నుల బొగ్గును బట్వాడా చేయడం జరిగిందని తెలిపారు. సెప్టెంబర్ నెలలో 13 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేశామన్నారు. అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేటాయించిన వార్షిక బొగ్గు లక్ష్యం 16.97 లక్షల టన్నులకు గాను 19.93 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 117 శాతంతో అన్ని ఏరియాల కంటే ప్రథమ స్థానం లో నిలిచిందని పేర్కొన్నారు. జేకే ఓసిలో గత సంవత్సరం 103 సెంటిమిటర్ల వర్షపాతం నమోదు కావడం జరిగిందని, ఈ సంవత్సరం 149 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు పేర్కొన్నారు. కోయగూడెం ఓసి లో గత ఏడాది 70 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయిందని, ఈ ఏడాది 85 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు తెలిపారు. గత సంవత్సరం జూలైలో వర్షాలు రావడం జరిగిందని, ఈ సంవత్సరం ఆగస్టు, సెప్టెంబర్ నెలలలో భారీగా వర్షాలు రావడం జరిగిందన్నారు. వర్షాల వల్ల కొంత ఉత్పత్తి తగ్గిందని, అందరూ సమిష్టి కృషి వల్ల కొత్తగూడెం కు మూడు, మణుగూరుకు నాలుగు పంపులను పంపడం జరిగిందన్నారు. 2023- 24 వార్షిక సంవత్సరంలో జేకే ఓసి రూ. 285 కోట్లు, కెఓసి రూ. 586 కోట్ల లాభాలు రావడం జరిగిందని పేర్కొన్నారు. తక్కువ కార్మికులు ఉన్నా కాని ఎక్కువ ఉత్పత్తి, లాభాలు రావడం సంతోషకరమన్నారు. 2023-24 వార్షిక సంవత్సరంలో సివిల్ విభాగంలో ఫంక్షన్ బడ్జెట్ రూ. 15




కోట్లు కేటాయించడం జరిగిందని, వీటితో కమ్యూనిటి హాల్, సిఈఆర్ క్లబ్ ఆధునికరణ, టేకులపల్లి హైటెక్ కాలనీలో సైతం కమ్యూనిటీ హాల్ నిర్మించడం జరుగుతుందని, త్వరలోనే ప్రారంభించినట్లు తెలిపారు. జెకె ఏరియాలో నీటి సమస్య వల్ల నూతన పైప్ లైన్ వేయడం, జేకే గ్రౌండ్ లో స్టేజి మార్చడం, అదేవిదంగా జిమ్, బాత్ రూమ్, సిఈఆర్ క్లబ్ లో షెటిల్ కోర్టు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు , యూనియన్ నాయకులు, ఉద్యోగులను జియం ప్రత్యేకంగా అభినందించారు.ఈ సమావేశంలో ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, ఎజియం (ఐఈ) గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, డిజియం (సివిల్) రవి కుమార్, ఫైనాన్స్ మేనేజర్ మధుబాబు, అధికారులు దిలీప్ కుమార్, శివకుమార్, సాయిస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి హైస్కూల్ గ్రౌండ్ ను పరిశీలించిన జియం

ఇల్లందు, అక్టోబర్ 1, ప్రజాజ్యోతి:
జేకే కాలనీలోని సింగరేణి స్కూల్ క్రీడా మైదానాన్ని మంగళవారం ఏరియా జియం జాన్ ఆనంద్ పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న స్టేజి పనులు, ఈ నెల 10న సింగరేణి సంస్థ అధ్వర్యంలో నిర్వహించే బతుకమ్మ ఆట-పాట వేడుకలు నిర్వహించు ప్రదేశం, నిమజ్జన నీటి కొలను, లైటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ నెల వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఇల్లందు ఏరియాలో నిర్వహించబోయే కంపెనీ లెవెల్ బాస్కెట్ బాల్ క్రీడల ఏర్పాట్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, డిజియం (సివిల్) రవికుమార్, ఏరియా వర్క్ షాప్ ఇంజనీర్ నాగరాజు నాయక్, పవన్ కుమార్, సివిల్ ఇంజనీర్ వెంకటేశం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.



## 303 సర్వే నెంబర్ లో ఉన్న భూములను ఎంజాయ్ మెంట్ సర్వే చేయాలి

### దొంగ పట్టాలు రద్దు చేయాలి

టేకులపల్లి, అక్టోబర్01, ప్రజాజ్యోతి :
303 సర్వే నెంబర్ లో ఉన్న భూములను ఎంజాయ్ మెంట్ సర్వే చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు రేపాకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సంపత్ నగర్, మిట్టపల్లి గ్రామంలో జోగ లక్ష్మయ్య అధ్యక్షతనగ్రామాల శాఖ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేపాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ 303 సర్వే నెంబర్ భూముల్లో అనేక సంవత్సరాలుగా సాగు చేస్తున్న స్థానిక గిరిజనులకు



పట్టాలు ఇవ్వకుండా , భూమి లేకుండానే కొందరికి దొంగ పట్టాలు ఇచ్చారని ఆయన ఆరోపించారు. భూమి లేకుండానే ఇచ్చిన దొంగ పట్టాలను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, వాస్తవంగా 303 సర్వే నెంబర్ లో ఉన్న భూమి కంటే ఎక్కువ భూమికి పట్టాలు ఇవ్వడంతో ధరణి లో వాస్తవ రైతులకు పట్టాలు రాలేదని ఆయన ఆరోపించారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఎంజాయ్ మెంట్ సర్వే చేయాలని డిమాండ్ చేశారు, తప్పుడు అగ్రిమెంట్ పత్రాలు సృష్టించి , చట్ట విరుద్ధం గా పట్టాలు పొందిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, అక్కడే పుట్టి, పెరిగిన ఆదివాసుల భూములకు హక్కు పత్రాలు ఇవ్వరు, కానీ విదేశాల్లో ఉండే స్థానికేతరులకు, అసలు భూమిలేని వారికి మాత్రం పట్టాలు ఇచ్చారని ఆయన విమర్శించారు. ఈ భూములన్నీ సమగ్ర సర్వే రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పర్యవేక్షణలో జరపాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు, మండల కమిటీ సభ్యులు పాయం వెంకన్న,జోగ రాంబాబు,పాయం అబ్బయ్య, నాగేశ్వరరావు, సీతమ్మ, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హైటెక్ సిటీ నూతన కార్యవర్గం

హైదరాబాద్ (ప్రజాజ్యోతి):
లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హైటెక్ సిటీ నూతన కార్యవర్గం సోమవారం రాత్రి ఎన్నుకోబడి వారి ప్రమాణ స్వీకారం, స్థానిక హెలెన్ కెల్లర్ సంస్థ చైర్మన్ లైన్ పటాన్ చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమనకు వైస్ డిస్టిక్ గవర్నర్ , లైన్ సురేష్ జజ్జాని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లైన్ మోహన్ దాస్ లియో క్లబ్ నూతన కార్యవర్గం చే ప్రమాణ స్వీకారులు చేయించారు. ఈ కార్యక్రమము స్థానిక హెలెన్ కెల్లర్స్ కళాశాల ఆవరణలో జరిగింది. లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హైటెక్ సిటీ ప్రెసిడెంట్గా లైన్ గుంజా వెంకట్రావు, జిహెచ్ఎంసి కాంట్రాక్టర్ ని ఎన్నుకోవడం, అతని ప్రమాణ స్వీకారం తరువాత తనకిచ్చిన పదవికి న్యాయం చేకూరుస్తానని, 2024-25 లైన్స్ క్లబ్ తనకిచ్చిన పదవికి




సదువైనటువంటి న్యాయం చేకూరుస్తానని ప్రమాణ స్వీకారం తరువాత వెంకట్రావు తెలిపారు. అదేవిధంగా లైవ్ జాజుల అంజయ్య సెక్రెటరీ గాను, లైన్ బిక్షపతి కోశాధికారిగాను నియమించడం తదుపరివారు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి లైన్ డాక్టర్ ఆర్ముగం మాస్టర్ ఆఫ్ శర్మని గాను, లైన్ ఎం. శశిధర్ రెడ్డి ఈవెంట్ చైర్మన్ గాను, లైన్ రాజేంద్ర కుమార్ ఈవెంట్ అడ్వైజర్ గాను వ్యవహరించారు ఈ కార్యక్రమానికి లియో క్లబ్ మరియు లైన్స్ క్లబ్ మెంబర్స్ లైన్ పి. ఉమా శంకర్ రెడ్డి రీజనల్ చైర్ పర్సన్, లైన్ మురళీకృష్ణ కూడా విచ్చేశారు. లైన్ జజ్జాని తన ముఖ్య అతిథి ప్రసంగములు 2024-25 లియనిస్టిక్ సంవత్సరానికి గాను ఎన్నుకోబడ్డ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసి, తమ డిస్ట్రిక్ట్ 320%ఖ% బుధవారం ఏవీ కాలేజీ నందు జరుపు సీనియర్ సిటిజెన్ మెగా మెడికల్ క్యాంపు కు సీనియర్ సిటిజన్స్ ఉదయం ఎనిమిది గంటలకు వచ్చి తమ పేర్లను నమోదు చేసుకుని అక్కడ ఉన్న డాక్టర్లతో సంప్రదించి తగు చికిత్సను పొందాలని ప్రజలను కోరారు. జనరల్ మెడిసిన్, ఈఎన్టి, స్పీచ్ అండ్ హియరింగ్, ఆర్థోపెటిక్, కంటికి సంబంధించిన డాక్టర్లు, హార్ట్ కు సంబంధించిన డాక్టర్ల, బిపి, షుగర్, ఫిజియోథెరపీ లాంటి వివిధ రకాలైనటువంటి డాక్టర్ల సలహాలను పొందవచ్చని సీనియర్ సిటిజనులను కోరారు.

## శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ లో బతుకమ్మ వేడుకలు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 1(ప్రజా జ్యోతి )
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారం లో గల



చిత్తారమ్మ దేవి నగర్ లో శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు బతకమ్మ వేడుకలలో పాల్గొన్న ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ మరియు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో పున్నారెడ్డి మాట్లాడుతూ దసరాకు ఉన్న ప్రాధాన్యతను తెలియజేశారు.

## హైదరాబాద్‌లో డీజే సౌండ్‌లపై నిషేధం

మొదటిపేజీ తరువాయి..

ఇకపై మతపరమైన ర్యాలీల్లో ఎలాంటి డీజేలనూ ఉపయోగించకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. భారీ శబ్దాలతో డీజేలు పెట్టి సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఈ మార్గదర్శకాలు జారీ చేశారు. అయితే సౌండ్ సిస్టమ్‌లను మాత్రం పరిమిత స్థాయిలో అనుమతిస్తున్నట్లు వెల్లడించారు. సౌండ్ సిస్టమ్ పెట్టడానికి కూడా పోలీస్ క్లియరెన్స్ తప్పనిసరని స్పష్టం చేశారు. నాలుగు జోన్లలో సౌండ్ సిస్టమ్‌లు పెట్టడానికి డెసిబిల్స్‌ను నిర్దేశిస్తూ కొత్త మార్గదర్శకాలు జారీ చేశారు. జనావాసాల ప్రాంతంలో ఉదయం 55 డెసిబెల్స్‌కు మించి పెట్టరాదని తెలిపారు. అలాగే రాత్రి వేళల్లో 45డెసిబెల్స్‌కు మించరాదని హుకుం జారీ చేశారు. మతపరమైన ర్యాలీల్లో బాణసంచా కాల్చడం పూర్తిగా నిషేధిస్తున్నట్లు పేర్కొన్నారు.



నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎవరైనా డీజేలు పెట్టినా, సౌండ్ సిస్టమ్స్ పరిమితికి మించి పెద్దపెద్ద శబ్దాలతో హంగామా చేసినా ఐదు సంవత్సరాల జైలు శిక్షతోపాటు రూ.లక్షల జరిమానా విధిస్తామని తెలిపారు. పదే పదే నిబంధనలు ఉల్లంఘిస్తే రోజుకు రూ.5వేల చొప్పున జరిమానా విధిస్తామని నగర పోలీసులు హెచ్చరించారు. వినాయక చవితి, దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు సహా బత్తుకమ్మ వంటి పండగలకు డీజేలు పెట్టడం అనేది ఈ రోజుల్లో సర్వసాధారణం అయిపోయింది. అయితే దీని వల్ల కొంత మంది ఇబ్బందులకు గురవుతున్నారని పోలీసులు అభిప్రాయపడుతున్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు భారీ శబ్దాల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్తున్నారు. ముఖ్యంగా అనారోగ్య సమస్యలు ఉన్నవారు పరిమితికి మించిన శబ్దాలతో తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు, వినికిడి సమస్యలు, అలాగే ఆస్పత్రుల్లో ఉన్న రోగులు సైతం భారీ శబ్దాలతో చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. విద్యాసంస్థలు సైతం ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయని వెల్లడించారు. అందుకే డీజేలను నిషేధిస్తున్నట్లు తెలిపారు. సౌండ్ సిస్టమ్‌లు మాత్రం పరిమితి మించకుండా వాడుకోవచ్చని చెప్తున్నారు. నిబంధనలు అతిక్రమించకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో పండగులు నిర్వహించుకోవాలని హైదరాబాద్ పోలీసులు చెప్తున్నారు. డీజేల అంశంపై ఇటీవల బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీపీ ఆనంద్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, రాజా సింగ్, పాషాఖాద్రీ, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాచకొండ సీపీ సుధీర్ బాబుతో పాటు సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. డీజేలపై నియంత్రణ అవసరాన్ని వివరిస్తూ సీపీ ఆనంద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రెండేళ్లుగా డీజేలతో పెద్ద ఎత్తున నిబంధనల ఉల్లంఘన జరుగుతుందని, ఈ సారి శృతిమించి జరిగిందని, దీనిపై సీఎం రేవంత్ రెడ్డి కూడా ఆరా తీశారని సీపీ తెలిపారు. డీజేలపై నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

# ఈటల రాజేందర్ పెద్ద స్కెచ్!

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి:
మరికొద్ది రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. దాంతో ఇప్పుడు రాష్ట్ర అధ్యక్షుడి నియామకం తప్పనిసరి అనే టాక్ నడుస్తోంది. అయితే.. రాష్ట్ర అధ్యక్షుడి పదవి కోసం పార్టీలోనూ పలువురు పోటీ పడుతున్నారు. ప్రధానంగా ఈటల రాజేందర్‌తోపాటు ధర్మపురి అరవింద్, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు ముందు వరుసలో ఉన్నారు. వీరే కాకుండా డీకే అరుణ, రఘునందన్ రావు పేర్లు సైతం వినిపిస్తున్నాయి. అయితే పార్టీ అధ్యక్ష పదవిపై కన్నేసిన ఈటల మాత్రం వీరికంటే ఎక్కువగా ప్రయత్నాల్లో ఉన్నారని టాక్ నడుస్తోంది. అందుకే నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటున్నారట. అలా ప్రజల్లో ఉంటేనే ప్లస్ అవుతుందని ఆయన నమ్మకం. అందుకే ఏ చిన్నపాటి సమావేశాలకైనా హాజరవుతున్నారు. కార్యకర్తలతో నిత్యం టచ్‌లో ఉంటున్నారు. మరోవైపు ఇటు హైడ్రా కూల్చివేతల పైనా ఆయన స్పీడ్ పెంచారు. హైడ్రా కూల్చివేతలపై కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. కొత్తపేటలోని గణేశ్ నగర్‌లో ఎంపీ ఈటల రాజేందర్ ధర్నాకు కూడా దిగారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి బీసీ నేతను ఆ పార్టీ చీఫ్‌గా ప్రకటించింది. దీంతో బీజేపీకి కూడా బీసీ క్యాండిడేట్‌నే నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. ఈ విషయాన్ని పసిగట్టిన ఆయన అందుకే ప్రజాక్షేత్రంలో తిరుగుతున్నారని ప్రచారం. మొత్తానికి భారీ స్కెచ్‌తోనే ఈటల నిత్యం ప్రజల్లో ఉంటున్నారని సమాచారం.

కాగా కేసీఆర్‌కు అండగా ఉంటూ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీ రోల్ పోషించారు. ఒకవిధంగా చెప్పాలంటే టీఆర్ఎస్ పార్టీలో కేసీఆర్ తరువాత అంతటి లీడర్ అయ్యారు. అటు తన సొంత నియోజకవర్గం హుజూరాబాద్ లోనూ తిరుగులేని నేతగా ఎదిగారు. ఎన్నిసార్లు ఎన్నికల్లో పోటీ చేసినా తిరుగులేని మెజార్టీతో విజయం సాధించారు. అలా హుజూరాబాద్ నియోజకవర్గం ప్రజలకు కూడా ఆయన అంత నమ్మకంతో ఉండడంతో బ్రహ్మరథం పట్టారు. ఆ తరువాత కేసీఆర్‌తో వచ్చిన విభేదాలతో ఈటల పార్టీ నుంచి బయటకు వచ్చారు. ఆ వెంటనే బీజేపీలో చేరారు.

ఇక అప్పటి నుంచి ఉద్యమ పార్టీలో కొనసాగిన ఆయన ఆ తరువాత ఉద్యమ పార్టీపైనే పోరాడాల్సిన పరిస్థితి వచ్చింది. ఇక అప్పటి నుంచి బీజేపీలో ఆయన చాలా యాక్టివ్ అయ్యారు. హైకమాండ్ నుంచి కూడా ఆయనకు సపోర్టు లభించింది. దాంతో అప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఓ స్థాయిలో విరుచుకుపడ్డారు. అనూహ్య పరిణామాల మధ్య కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అధికారం చేపట్టి కూడా పది నెలల కాలం అవుతోంది. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుంచే ఈటల ఆ ప్రభుత్వంపై విరుచుకుపడుతూనే ఉన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై ఎప్పటికప్పుడు నిలదీస్తూనే ఉన్నారు. అటు రైతుల రుణమాఫీ కానీ, రైతు భరోసా పైనా కానీ ప్రశ్నించారు.

## శాసనమండలి చీఫ్‌విప్‌గా మహేందర్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

ముగియనుండడంతో ఈనెల 4న విప్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి, శాసన మండలి స్పీకర్‌కు సమాచారం ఇవ్వడంతో మహేందర్ రెడ్డికి పైలెట్, ఎస్కార్ట్ వాహనాలను కేటాయించారు. వీటితో పాటు 8మంది ఎస్కార్ట్ సిబ్బందిని కూడా కేటాయించారు. కేటాయించిన వాహనాలు



పాతవిగా ఉండడంతో వాటి స్థానంలో కొత్త వాటిని కేటాయించాలని ఎమ్మెల్సీ కార్యాలయం నుంచి ప్రభుత్వానికి లేఖను కూడా పంపారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత మహేందర్‌రెడ్డిని ప్రోటోకాల్ పరిధిలోకి తీసుకు వచ్చి రంగారెడ్డి లేదా వికారాబాద్ జిల్లా బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. ఇటీవల తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం రోజు మహేందర్‌రెడ్డికి మేడ్చల్ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించి అక్కడ జాతీయ జెండాను ఎగురవేసే అవకాశం కల్పించింది.

## భద్రతపై ఇచ్చిన హామీలపై కానరాని చర్యలు

మొదటిపేజీ తరువాయి..

వైద్య విద్యార్థులు ఇటీవల ఆందోళనలు విరమించిన విషయం తెలిసిందే.

ఈ క్రమంలో జూనియర్ వైద్యులు మంగళవారం తిరిగి ఆందోళనలు చేపట్టారు. తమ భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి సానుకూల వైఖరి కనిపించడం లేదని వారు ఆరోపించారు. మా భద్రతకు సంబంధించిన డిమాండ్లను నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి సానుకూల వైఖరి కనిపించడం లేదు. సీఎం మమతా బెనర్జీ చర్చల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ప్రయత్నాలు చేయడం లేదు. విధులకు శాశ్వతంగా విరమణ తెలిపి ఆందోళనలు కొనసాగించాలని నిర్ణయించాం అని డాక్టరలు పేర్కొన్నారు.

అదేవిధంగా తమ డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే ఇది పూర్తిస్థాయిలో కొనసాగుతోందని ఆయన వెల్లడించారు. ఇక, సెంట్రల్ కోల్‌కతాలోని స్క్వేర్ కళాశాల నుంచి ధర్మతల వరకు బుధవారం జూనియర్ వైద్యులు మార్చ్‌కు పిలుపునిచ్చారు. తమతో పాటు ఈ మార్చ్‌లో పాల్గొనాలని ప్రజలను కోరారు. పశ్చిమబెంగాల్‌లోని ఆర్జీకర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బాధితురాలికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు నిరసనలు చేపట్టారు. ఈ ఘటన పెనుదుమారం రేపడంతో సుప్రీంకోర్టు దీన్ని సుమోటోగా స్వీకరించింది. ఈ క్రమంలో వైద్య విద్యార్థులు విధుల్లో చేరాలని సూచించింది. ఇక, బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో చర్చలు జరిపి తమ డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో 42 రోజులు కొనసాగించిన నిరసనలు విరమించి గతనెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు. ఇదిలాఉండగా.. హత్యాచారానికి గురైన వైద్య విద్యార్థికి న్యాయం చేయాలనేది వైద్య విద్యార్థుల ప్రధాన డిమాండ్. ఇక, ఆరోగ్య కార్యదర్శి ఎన్ఎస్ నిగమ్‌ను విధుల నుంచి తొలగించడం, రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలల్లో భద్రతా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రుల్లో పోలీసుల రక్షణను పెంచాలని, శాశ్వత మహిళా పోలీసు సిబ్బందిని నియమించాలనేవి వారి డిమాండ్లు.

## మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ను తెచ్చిందే బీఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి..

మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతల తీరును తప్పుబట్టారు. 'మూసీ ప్రక్షాళనపై విపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాయి. మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్ ను తెచ్చిందే బీఆర్ఎస్ సర్కారు. మూసీలో అక్రమ కట్టడాలను గుర్తించాలని గతంలో కేసీఆర్ ఆదేశించలేదా?. మూసీని కాలుష్య రహితంగా చేయాలని కేసీఆర్ చెప్పలేదా? గతంలో బీఆర్ఎస్ నేతలు చేసిన పనులను మరిచిపోయినట్లున్నారు. పేదలు, మధ్య తరగతి ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం. 2021లో మూసీపై బీఆర్ఎస్ ప్రభుత్వం సమావేశాలు నిర్వహించింది.

మూసీకి 50 మీటర్ల దూరంలో బఫర్ జోన్ ను నిర్ణయించారు. మాస్టర్ ప్లాన్ పూర్తి చేయాలని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. బీఆర్ఎస్ హయాంలోనే మూసీ సరిహద్దులను ఫిక్స్ చేశారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకంటూ బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. విశ్వనగరం అనే పేరులోనే కాక కార్యాచరణ చేపట్టాలని మా ప్రభుత్వం ఆలోచిస్తుంది' అంటూ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## నేటినుంచి ఉభయ రాష్ట్రాల్లో స్కూళ్లకు సెలవులు

మొదటిపేజీ తరువాయి..

సెలవులను ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. టీచర్ల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకొని దసరా సెలవుల



తేదీలను ఒక రోజుకు ముందుకు మార్చారు. తొలుత అక్టోబర్ 4 నుంచి 13 వరకు సెలవులను ప్రకటించారు. ఉపాధ్యాయ సంఘాల నుంచి అభ్యర్థనలు రాగా.. ఈ సెలవులను అక్టోబర్ 3 నుంచి 13 వరకు మార్చారు. 14న పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు ఉత్తర్వులు జారీ చేశారు. అక్టోబర్ నెలలో అటు తెలంగాణ.. ఇటు ఆంధ్రప్రదేశ్ లోని స్కూళ్లు, పాఠశాలలకు సెలవులే సెలవులు ఉండనున్నాయి. ఈ సంవత్సరంలో అత్యధికంగా ఈ నెలలోనే ఎక్కువ పండుగులు వచ్చాయి. దసరా, దీపావళి పండుగలు ఒకే నెలలో రావడంతో విద్యార్థులకు భారీగా సెలవులు లభించాయి. ఈ రెండు పండుగుల దృష్ట్యా అక్టోబర్ నెలలో ఏకంగా స్కూల్స్ 16 రోజుల పాటు మూతపడనున్నాయి. అక్టోబర్ 3 నుంచి 14 వరకు ఏపీలో దసరా సెలవులు ప్రకటించగా.. అక్టోబర్ 2 నుంచి 14 వరకు ఏకంగా 13 రోజుల పాటు తెలంగాణ సర్కార్ దసరా సెలవులు ప్రకటించింది. తెలంగాణలో బతుకమ్మ సంబరాలు కూడా దసరా పండుగ ముందు ప్రారంభం కానున్నాయి. ఈ సంబరాలు మొత్తం 9 రోజులు ఉంటాయి. ఎంగిలి బతుకమ్మ పండుగ అక్టోబర్ 2న ఉండనుంది. ఆరోజు ఎలాగో గాంధీ జయంతి కాబట్టి.. పాఠశాలలకు అఫీషియల్ హాలిడే. అక్టోబర్ 31న దీపావళి పండుగ సందర్భంగా.. స్కూల్స్, కాలేజీలకు సెలవు ఉంటుంది. అక్టోబర్ 20, 27 తేదీల్లో ఆదివారాలు కూడా కలిపి ఏకంగా ఈ నెల దాదాపుగా 16 రోజులు విద్యార్థులకు సెలవులు ఉంటాయి. అంటే.. అక్టోబర్‌లో స్కూల్స్ పని చేసేది కేవలం 14 రోజులు మాత్రమే.

## శ్రీ వైష్ణవి పాఠశాలలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే సంబరాలు

### ముందస్తుగా దసరా, బతుకమ్మ పండుగ సంబరాలు

### దినదినాభివృద్ధి చెందుతూ నేడు జాతీయస్థాయికి శ్రీ వైష్ణవి ఖ్యాతి

సంగారెడ్డి, అక్టోబర్ 1, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :
సంగారెడ్డి పట్టణంలోని శ్రీ వైష్ణవి పాఠశాలలో మంగళవారం గ్రాండ్ పేరెంట్స్ డే సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు ఆటపాటలతో సూపర్ లో నాకట్టుకున్నారు. ముఖ్యంగా నర్సరీ క్లాస్ చెందిన విద్యార్థులు చేసిన నృత్యం పై సభాస్థలి లో ఉన్నటువంటి






వారి కరతాల జనులతో సమస్యలు మార్మోగిపోయింది. అనంతరం పాఠశాలలోని ప్రతీక క్లాస్ కు చెందిన విద్యార్థిని విద్యార్థులు వారి నృత్యాలతో చూపరుల నాకట్టుకున్నారు . ఈ సందర్భంగా పాఠశాలల గ్రూప్ చైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ తమ సంగారెడ్డి శాఖ పాఠశాల 2016లో ప్రారంభమైందని , అప్పటినుండి ఇప్పటివరకు వెను తిరిగి చూడకుండా దినదినాభివృద్ధి చెందుతుందని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు . తమ స్కూల్లో మొదటి బ్యాచ్ లో ఉన్న నేడు మెడిసిన్ ర్యాంకుల్లో, ఇంజనీర్ ర్యాంకులు ఉండడమే కాకుండా ఐఐటీలలో కూడా తమ విద్యార్థులు పోటీ పడుతున్నారని అని తెలియజేశారు . ఎందుకు విద్యార్థిని తల్లిదండ్రులు మాకు ఎంతో సహకరిస్తున్నారన్నారు. శ్రీ వైష్ణవి పాఠశాల సేవా దృక్పథంతో నడిపిస్తున్నామని, మునుముందు కూడా విద్యార్థుల పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పాఠశాల డైరెక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యతోపాటు వినయం కూడా నేర్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు నిరంతరం విద్యతోపాటు ఆటపాటల్లో కూడా నైపుణ్యాన్ని నేర్పిస్తున్నామన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ విశాల దేవి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు అందరూ ఉన్నత స్థాయిలో ఉండడం తమకెంతో గర్వకారణం అన్నారు . తమకు మెరుగైన ఉపాధ్యాయ బృందం ఉండడంతో వారందరి సహకారంతో పాఠశాలలో మెరుగైన విద్యను అందిస్తున్నామని తెలియజేశారు . తాము చేపట్టిన ప్రతి కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రాండ్ పేరెంట్స్ చాలా సహకరిస్తున్నారు అన్నారు. విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించడంతోపాటు తల్లిదండ్రుల పట్ల గౌరవం, గ్రాండ్ పేరెంట్స్ పైన గౌరవం పెంచడంపై విద్యార్థులకు పాఠశాలలో తగిన సూచనలు సలహాలు ఇవ్వడమే కాకుండా వారిని ఒక మంచి మార్గంలో తీర్చి దిద్దడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాళ్లు ఎం నాగమణి, ఉమా, జ్యోతి, శ్రావణి, మౌనిక, నవిత అపర్ణ, త్రివేణి , రేఖ, అశ్విని, లతా, శ్యామల, బాలమణి , స్పందన విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రాండ్ పేరెంట్స్, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బిజెపి రైతుదీక్ష



మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ హయాంలో గిట్టుబాటు ధర లు ఎంత ఉన్నాయి... మోదీ హయాం లో రైతు గిట్టుబాటు ధరలు ఎలా పెరిగాయో కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలు పచ్చి మోసాలు గా మిగిలి పోయాయని, ఈ దీక్షలు ప్రతి జిల్లా కు విస్తరించాలని పిలుపునిచ్చారు. డబ్బున్నోళ్ల దగ్గర వసూళ్ల కోసమే హైడ్రా ను ఏర్పాటు చేశారని మండిపడ్డారు అరవింద్. కాంగ్రెస్ నాయకులు రైతులు, మహిళలు, యువత, ఎన్నారై లను మోసం చేసి జేబులు నింపుకున్నారని అన్నారు. కాళేశ్వరం నీరు ఎత్తి పోసిన నీరు మారేందుకు ఒక్క కిలోమీటర్ కాలువ తీయలేదని అన్నారు. అవినీతి కోసమే కాంగ్రెస్, బీఆర్ఎస్ లు పనిచేశాయని అన్నారు. కేసీఆర్ కు పోరగాళ్ళు ఎవరైనా ఓటేస్తారా అని ఎద్దేవా చేశారు. ఈ దీక్షలో పాల్గొన్న బీజేఎల్పీ నేత యేలేటి మహేశ్వర వంటి నేతలు కూడా ప్రభుత్వంపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గజినీలా ఇచ్చిన హామీలు మర్చిపోతున్నారని అన్నారు. ఇక్కడ డబ్బులు వసూలు చేసి ఢిల్లీకి కప్పం కడుతున్నారని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా 8 నుంచి 9శాతం ట్యాక్స్ వసూలు చేస్తున్నారని అన్నారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967